## హనుమాన్ దేవాలయంలో సీపీ సత్యనారాయణ ప్రత్యేక పూజలు



16లో...


# కరీంనగర్ వార్త



ఆదివారం 16, అక్టోబర్ 2022 | 16 పేజీలు


# రూ.399తో




# రూ.10 లక్షల బీమా

తక్కువ ప్రీమియం.. ఎక్కువ ప్రయోజనం

తపాల శాఖలో కొత్త పథకం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:**

తపాల శాఖ సరికొత్త పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం కలిగించే విధంగా ఒక కొత్త ప్రమాద బీమాను అమలు చేసింది. రూ. 399 చెల్లించటం ద్వారా ఏడాది పాటు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల చెల్లించనున్నారు. అనారోగ్యం భారిన పడితే ఆరోగ్య బీమా ఆసుపత్రి ఖర్చులను చెల్లిస్తుంది. కానీ ప్రమాదం జరిగినప్పుడు పాక్షికంగా వైకల్యం, లేదా శాశ్వత వైకల్యం పొందవచ్చు లేదా ఆ వ్యక్తి మరణించవచ్చు. ఇలాంటి పరిస్థితి ఎదురయినప్పుడు వ్యక్తిగత బీమా అండగా నిలుస్తుంది. అందుకోసం తపాల శాఖ ప్రమాద బీమాను గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీ పేరుతో కొత్త పథకంను ఇటీవల ప్రారంభించింది. ఏడాదికి రూ. 399 చెల్లిస్తే రూ. 10 లక్షల బీమా వర్తిస్తుంది. ఈ పథకంలో చేరే వారు తప్పకుండా పోస్టల్ పేమెంట్ బ్యాంకు (ఐపిపిబి) ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. తక్కువ ప్రీమియంతో అనేక ప్రయోజనాలు కల్పించారు.

2లో...

## నేడు గ్రూప్ I ప్రిలిమినరీ

# పరీక్ష

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు
- జిల్లా కేంద్రంలో 17 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
- హాజరు కానున్న 4266 మంది అభ్యర్థులు
- ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు
- ఉదయం 8.30 గంటల నుంచి పరీక్ష కేంద్రంలోకి అనుమతి

2లో..

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పరీక్షల కోసం మొత్తం 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు జరుగనున్నాయి. సిరిసిల్ల పట్టణంలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష కోసం ఏర్పాటు చేసిన 17 పరీక్ష కేంద్రాలలో 4,266 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు.



## రెండు నెలల్లో మూలవాగు బండ్ సుందరీకరణ

# పనులు పూర్తి చేయాలి

శివరాత్రిలోగా వేములవాడ పట్టణం అధ్యాత్మికత ఉట్టి పడేలా తీర్చిదిద్దాలి

వేములవాడలో వ్యర్థాలు ఇష్టారీతిన పడేసే వారికి జరిమానాలు వేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



## అకాల వర్షంతో

# అన్నదాత విలవిల



16లో...

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలో కురిసిన అకాల వర్షాలతో మోర్రాయిపల్లె శివారులో ముస్తాబాద్‌కు చెందిన రైతు నల్ల రాజయ్య పొలం మూడు ఎకరాల ఐదు గుంటల వరిపంట నేలకు ఒరగడంతో దిక్కుతోచని స్థితిలో దంపతులు ఇరువురు నేలకొరిగిన పంటను కట్టలు కడుతూ నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

## సైబర్ మోసాలను అరికట్టడం కోసం

# అప్రమత్తంగా ఉండాలి

రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ఆర్థిక నేరాలకు పాల్పడేందుకు రోజుకు ఒక రకమైన పద్ధతిని సైబర్ నేరగాళ్లు ఎంచుకుంటున్న ప్రస్తుత తరుణంలో వాటిని అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. ఆన్‌లైన్ వేదికగా సైబర్ నేరగాళ్లు విసిరే వలకు చిక్కకుండా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రభుత్వం, పోలీసు వారు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి అమాయకులు బలవుతూన్నరని, ఆర్థికంగా నష్టపోతున్న సంఘటనలు తరుచూ వెలుగు చూస్తున్నాయని తెలిపారు.

16వ పేజీలో...

# రూ.399తో రూ.10 లక్షల బీమా

**మొదటిపేజీ తరువాయి...**

**పాలసీ ప్రయోజనాలు...** ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ తన కస్టమర్లకు గ్రూప్ యాక్సిడెంట్ బీమా పాలసీని అందిస్తోంది. 18 నుండి 65 ఏళ్ల మధ్యలో వయస్సు కలిగిన వారు ఈ బీమా పాలసీ తీసుకోవచ్చు. ఆధార్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పాలసీని తీసుకునే అవకాశం ఉంది. ప్రమాదంలో మరణించినా, శాశ్వత వైకల్యం ఏర్పడినా అవయవాలు కోల్పోయినా రూ. 10 లక్షలు చెల్లిస్తారు. ప్రమాదం జరిగి పాలసీ తీసుకున్న వ్యక్తి వైద్యం కోసం ఆసుపత్రిలో చేరితే ఐపిడి కింద రూ. 60 వేలు, ఔట్ పేషెంట్‌కు రూ. 30 వేలు ఇస్తారు. ఇంకా పాలసీ తీసుకున్న వారికి ఇతర బెనిఫిట్స్ కూడా ఉన్నాయి. విద్య ప్రయోజనాలకు గరిష్టంగా ఇద్దరు పిల్లలకు రుసుములో 10 శాతం లేదా రూ. లక్ష వరకు ఎంచుకోవచ్చు. కుటుంబ ప్రయోజనాలకు రూ. 25 వేలు, అంత్యక్రియలకు రూ. 5 వేలు అందిస్తారు. పథకంలో మరో ఐచ్ఛికం కింద ఏడాదికి రూ.299 చెల్లిస్తే మృతి, పక్షవాతం, వైకల్యం, వైద్య ఖర్చుల కోసం నిభందనల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు ఇస్తారు.

# నేడు గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్ష

**మొదటిపేజీ తరువాయి...**

పరీక్షల నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేలు పలుమార్లు సమీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాలలో సూచికల బోర్డులు, టాయిలెట్స్, విద్యుత్ సదుపాయం, సిసి కెమెరాలు తదితర వాటిని ఏర్పాటు చేశారు. అలాగే పరీక్ష సమయంలో ప్రతి అరగంటకు ఒకసారి అభ్యర్థులకు సమయం తెలియజేసేలా గంటను కొట్టనున్నారు. అన్ని కేంద్రాల వద్ద ఒక ఎస్ఐ స్థాయి అదికారితోపాటు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నారు. స్ట్రాంగ్ రూం నుంచి పరీక్ష కేంద్రాలకు క్వశ్చన్ పేపర్‌లు బందోబస్తు మధ్య తీసుకెళ్ళాడానికి పోలీసులు ఏర్పాట్లు చేశారు.

**గ్రూప్ I ప్రిలిమ్స్ పరీక్షలకు సంబంధించిన వివరాలు**

– అభ్యర్థులు హాల్ టికెట్ ఉంటేనే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. హాల్ టికెట్‌తో పాటు ఏ4 షీట్‌పైన ప్రింట్ తీసుకోవాలి. కలర్ ప్రింట్ అయితే మంచిది. హాల్ టికెట్ మీద ఫోటో, సంతకం స్పష్టంగా కనిపించేలా ఉండాలి. ఒకవేళ హాల్ టికెట్‌పై ఫోటో, సంతకం స్పష్టంగా కనిపించకపోతే అభ్యర్థులు మూడు పాస్ పోర్టు ఫోటోలు వెంట తెచ్చుకోవాలి. ఆ ఫోటోలను గెజిటెడ్ ఆఫీసర్‌తో అటెస్ట్ చేయించాల్సి ఉంటుంది.

– ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు జరుగుతాయి.

– అభ్యర్థులు హాల్‌టికెట్ ఉంటేనే పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడతారు. హాల్ టికెట్‌తో పాటు పాస్‌పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, ఆదారు కార్డు, ప్రభుత్వ ఎంప్లాయ్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ ఏదో ఒకటి గుర్తింపు కార్డుగా వెంట తెచ్చుకోవాలి

– పరీక్ష ఉదయం 10.30 నిమిషాలకు ప్రారంబం అవుతుంది. అభ్యర్థులు రెండు గంటల ముందునుంచే అంటే 8.30 గంటల నుంచే పరీక్ష కేంద్రాలకు అనుమతించడం జరుగుతుంది. ఒకసారి గేట్ మూసేస్తే పరీక్ష ముగిసే వరకు తెరవరు.

– క్యాలకులేటర్స్, మాథ్స్ టేబుల్స్, లాగ్‌బుక్స్, పేపర్స్, సెల్‌ఫోన్స్, ట్యాబ్లెట్స్, పెన్‌డ్రైవ్, బ్లూటూత్ పరికరాలు, వాచ్, లాగ్ టేబుల్స్, వాలెట్, హ్యాండ్ బ్యాగ్స్, రైటింగ్ ప్యాడ్స్ లాంటివి పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదు.

– హాజరైన అభ్యర్థి హాల్ టికెట్‌పై ఉన్న ఫోటోతో వెంట తెచ్చిన ఐడెంటిటీ కార్డుపై ఉన్న ఫోటోను తనిఖీ చేస్తారు. తప్పుగా తేలితే చర్యలు తీసుకుంటారు.

– ఓఎంర్ షీట్‌పై హాల్ టికెట్ నంబర్, టెస్ట్ బుక్ లెట్ నంబర్, వెన్యూ కోడ్‌ను నమోదు చేయడానికి అభ్యర్థి బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌ను మాత్రమే వాడాల్సి ఉంటుంది. ఇంక్‌పెన్‌ను వాడినా, సూచించినా ప్రదేశాల్లో కాకుండ ఇతర చోట పెన్‌తో ఏమైనా రాసినా ఓఎంఆర్ షీట్‌ను ఇన్వాలిడ్‌గా పరిగణిస్తారు.

– వైట్నర్న్, చాక్ పౌడర్, బ్లేడ్, ఎరేజర్‌ను ఓఎంర్ షీట్‌పై వినియోగించిన ఓఎంఆర్ షీట్‌ను ఇన్వాలిడ్‌గా పరిగణిస్తారు. పరీక్ష కేంద్రాలలో ఇతరులతో మాట్లాడడం, వస్తువులను పక్కవారి నుంచి అడగడం, స్లోగన్స్ చేయడం, ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటారు.

– అభ్యర్థులు నిర్ణీత సమయం కంటే ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్ష సమయం ముగిసే వరకు అభ్యర్థులు భయటకు వేళ్లేందుకు అనమతించరు.

**గ్రూప్ I పరీక్షలకు అన్ని ఏర్పాట్లు: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

ఆదివారం జరుగనున్న గ్రూప్ 1 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తహసీల్దార్ క్యాడర్ అధికారులను లైజన్ అధికారులుగా, ఉప తహసీల్దార్‌లను సహాయ లైజన్ అధికారులుగా ఏర్పాటు చేశామన్నారు. ఫ్లయింగ్ స్కాడ్‌లు, సూపర్‌వైజర్‌లు, చీఫ్ సూపరిండెంట్‌లను నియమించామన్నారు.

# అధికారులు స్పందించాలి

**- కేసు నమోదు మూడు నెలలైనా విచారణ లేదు**

**- భూ ఆక్రమణదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ భూమి ఆక్రమించి, కేసు అయి మూడు నెలలుగా వస్తున్నప్పటికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి సంబందిత అధికారులపై మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రాయికల్ శివారులో గత కొన్ని సంవత్సరాల క్రితం ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు 3.06 ఎ.గు భూమి ఆసుపత్రికి విరాళంగా ఇచ్చారు. అందులో కొంత భూమి ఆసుపత్రి ఏర్పాటు చేయగా మరికొంత భూమిపై వారి వారసులు దొంగ పత్రాలు సృష్టించి భూమి మాదేనని పేర్కొనడంతో సంబంధిత అధికారులు విచారణ చేపట్టగా దొంగ పత్రాలతో భూమిని కబ్జా చేస్తున్నారని తేలడంతో వారిపై జూన్ 29 తేదినా కేసు నమోదు అయింది. కానీ మూడు నెలల 15 రోజుల కావస్తున్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై జగిత్యాల జిల్లా కలెక్టర్ కలిసి పూర్తి వివరాలు తెలియజేశానని వారిపై వెంటనే చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని పేర్కొన్నట్లు తెలిపారు. సామంత వ్యక్తులు సృష్టించిన పాత్రలన్ని నకిలీవన్ని తేలినప్పటికి ఇంతవరకు వారిపై అధికారులు కానీ ప్రభుత్వం గాని స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం భూములు ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నకిలీ పత్రాలను జిల్లా కలెక్టర్ రద్దుచేసి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లపల్లి దుర్గయ్య, కాంగ్రెస్ నాయకులు గుంటి జగదీశ్వర్, గాజుల రాజేంధర్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్‌లో ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయం

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:**

చారిత్రక చరిత్ర కలిగి తెలంగాణలోనే వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తున్నా వరంగల్‌లో ప్రావర్టీ షో నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్‌లో రెండు రోజుల పాటు హన్మకొండలోని విష్ణుప్రియ గార్డెన్లో జరునగున్న క్రెడాయ్ వరంగల్ ప్రాపర్టీ ఫో– 2022ను ప్రభుత్వ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి జ్యోతి వెలిగించి మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చారిత్రక చరిత్ర కలిగి తెలంగాణలోనే వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తున్న



వరంగల్‌లో ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయమన్నారు. రెండు రోజుల పాటు జరిగే ప్రాపర్టీ షో నందు రియల్టర్లు, బిల్డింగ్ మెటీరియల్ తయారీదారులు, కన్సల్టెంట్లు, ఆర్థిక సంస్థలను ఒకేతాటిపైకి తీసుకురావడానికి, రియల్ ఎస్టేట్ రంగంలో అత్యాధునిక దోరణులను ఒకే చోట ప్రదర్శించడానికి కృషి చేసిన క్రెడాయి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సొంత ఇంటి కళను నిజం చేసేందుకు కెడ్రాయి కృషి చేయాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వరంగల్‌లో వ్యాపార అభివృద్ధికి పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావాలి. అందుకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు సహకారం అందిస్తున్నారు.

# గ్రూప్-I పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- అభ్యర్థులు రెండు గంటల ముందే పరీక్ష కేంద్రానికి రావాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రూప్–1 పరీక్షలు అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అదికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుండి గ్రూప్–1 ఎగ్జామ్‌లో బాగంగా టెలికాన్ఫరెన్స్ లో సంబంధించిన అధికారులు, వివిధ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ జి.రవి మట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు రెండు గంటల ముందే పరీక్ష కేంద్రానికి రావాలని గతంలో చెప్పిన విధంగా అభ్యర్థులు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రం బయట పోలీస్ బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, అరుణశ్రీ, ఆర్డివవోలు, డిఈఓ కలెక్టర్ సూపరిటెండెంట్‌లు పాల్గొన్నారు.

# సరదాగా కొబ్బరిబొండం త్రాగిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద సామాన్యుడిగా స్థానిక నాయకులతో కలిసి సరదాగా కొబ్బరిబొండం త్రాగిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, పాక్స్ చైర్మన్ సాగర్‌రావు, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరిఫ్, తదితరులు ఉన్నారు.

# గ్రూప్ వన్ పరీక్ష అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకూడదు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రూప్–1 పరీక్షరాసే అభ్యర్థులకు ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రూప్–1 పరీక్ష కేంద్రాలను సందర్శించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా కలెక్టర్ హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఆర్యభట్ట హైస్కూల్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ పరీక్షా కేంద్రంలో రిజిస్ట్రేషన్ డెస్క్ బయోమెట్రిక్ విధానం ఉన్నందున పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 8గంటల నుంచి పరీక్షా కేంద్రాలకు చేరుకుంటారని అధికారులు సమయానుకూలంగా విధుల్లో ఉండి అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలన్నారు. పరీక్షా కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. సీసీకెమెరాలు ఏర్పాటు చేసినందున రికార్డింగ్ పనితీరును పర్యవేక్షించాలన్నారు. తాగునీరు వైద్యశిబిరం ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే సెయింట్‌పాల్స్, సాన్‌మారియా హైస్కూళ్లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కూడా సందర్శించి పరిశీలించారు. అధికారులు అందరూ అందుబాటులో ఉండి పరీక్షాకేంద్రాల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు తెలియచేయాలన్నారు. బస్టాండ్‌లో, చౌరస్తాలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు తప్పనిసరిగా హెల్ప్‌డెస్క్‌ను సందర్శించాలని సలహాలు, సూచనల ప్రకారంగా ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవోలు సిహెచ్.మధుమోహన్, కృష్ణవేణి, డీపీవో రంగాచారి, మున్సిపల్ కమిషనర్ రజిత, జనగామ తహసీల్దార్ రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పర్యటించిన స్పెషల్ ఆఫీసర్ స్వప్న

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలో పర్యటించిన స్పెషల్ ఆఫీసర్ స్వప్న ఎంపిడివో రమాదేవితో కలిసి పలు గ్రామాల్లోని పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం అందిస్తున్న తీరుపై సమీక్షించారు. పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాల్లో వసతులను, సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాలు కురుస్తునన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

## హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిని సన్మానించిన ఎంపీపీ

వేములవాడరూరల్, ప్రభాతవార్త :



తెలంగాణ హైకోర్టు న్యాయవాది తీగల రాంప్రసాద్‌గౌడ్‌ను శనివారం వేములవాడ రూరల్‌ఎంపీపీ బండ మల్లేశం యాదవ్ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. వేములవాడ వాస్తవ్యుడైన న్యాయవాది రాంప్రసాద్‌గౌడ్ ప్రభుత్వ హైకోర్టు న్యాయవాదిగా నియామకం కావడం సంతోషంగా ఉందన్నారు. వారు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కాంక్షించారు.

# నేరాలు-దారుణాలు

## జె.ఎన్.టి.యు. గ్రూప్ I పరీక్ష కేంద్రం

కొడిమ్యాల ప్రభాతవర్త:

జె.ఎన్.టి.యు. ఇంజనీరింగ్ కళాశాల నాచుపల్లిలో గ్రూప్ 1 సర్వీస్ పరీక్ష కేంద్రంతేది: 16-10-2022 ఆదివారంపరీక్ష సమయం ఉదయం పది గంటల ముప్పై ని॥ నుండి మధ్యహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. ఈ పరీక్ష కేంద్రంలో 744 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారు. అభ్యర్థులను డాక్యుమెంట్స్ మరియు బయోమెట్రిక్ పరిశీలన కొరకు ఉదయం ఎనిమిది గం॥ల నుండి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబడును. మరియు ఉదయం పది గంటల పదిహేను ని॥లకు గేటు మూసివేయబడుతుంది. పరీక్ష వ్రాసే అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ మరియు ఏదైన ఒక గుర్తింపు కార్డు తప్పని సరితీసుకురావాలని, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు అని, హాల్ టికెట్ లోని నిబంధనలను అనుసరించి మాత్రమే లోనికి అనుమతించబడును అని, పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి అయినవని పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ డా॥ డి. రమేష్, ప్రిన్సిపాల్, జె.ఎన్.టి.యు.హెచ్. ఇంజనీరింగ్ కళాశాల గారు వివరించారు.

# ధ్వంసమైన రోడ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

### - మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు డిమాండ్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మడక గ్రామం నుండి గుంపుల వరకు ఇసుక రీచ్‌ల వల్ల ధ్వంసమైన రోడ్లను పున: నిర్మాణం చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ.... పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి 6నెలల క్రితం మడక గ్రామం నుండి గుంపుల వరకు రోడ్లు మంజూరు అయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని పాలాభిషేకం చేయడం తప్ప అమలుకు నోచుకున్న పరిస్థితులు లేవని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిపించిన పాపానికి దాసరి మనోహార్ రెడ్డి అక్రమ ఇసుక అమ్ముకునే దానిమీద శ్రద్ధ తప్ప, ధ్వంసమైన రోడ్ల పున: నిర్మాణంపై లేదని, సెప్టెంబర్ 23వ తేదిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మడక గ్రామం నుండి గుంపుల వరకు ఇసుక రీచ్‌ల వల్ల ధ్వంసమైన రోడ్ల పున: నిర్మాణం చేయాలని పాదయాత్ర చేసి 20 రోజులు గడుస్తున్న స్థానిక టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని అన్నారు. ఓదెల మండలంలోనే 11 ఇసుక రీచ్‌లను పిలవడం, అనధికారంగా ఇసుక పెద్ద మొత్తంలో డంప్ చేసి ఎలాంటి వే బిల్ లేకుండా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం, ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఇదంతా జరగడం అసంభమని అన్నారు. రోడ్ల ధ్వంసం వల్ల బాయమ్మపల్లి గ్రామానికి చెందిన బొడిగె సమ్మయ్య అనే రైతు సైకిల్ నుండి పడిపోవడంతో చేయి విరిగిందని, ఈ పాపం టిఆర్ఎస్ నాయకులకు, ఎమ్మెల్యేకు తాకుతుందని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మట్టి ఇసుక అమ్ముకోవడం, తన సోదరుడు బొంపల్లి గ్రామంలో గుట్ట మట్టి అమ్ముకోవడం ఇలా రెండు సార్లు గెలిపించినందుకు నేను ఏది వదిలిపెట్ట అన్నట్లు ఎమ్మెల్యే వ్యవహారం ఉందని, పెద్దపల్లి ప్రజలందరూ ఈ పరిస్థితులను గమనించాలని, రాబోయే 10 రోజుల్లో మడక నుండి గుంపుల వరకు ధ్వంసమైన రోడ్లను పున: నిర్మాణం చేయకపోతే రోడ్ల గురించి, అక్రమ ఇసుక రవాణాపై కాంగ్రెస్ పార్టీ తరపున మా కార్యాచరణ ఉంటుందని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సర్పంచ్ అంకం రమేష్, ఎంపిటిసిలు రాగిడి రవీందర్ రెడ్డి, తిప్పారపు శారద సంపత్, మాజీ వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య, మాజీ ఎంపిటిసి బొడకుంట శంకర్, నీర్ల శ్రీనివాస్, చొప్పరి రాజయ్య, మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్ రెడ్డి, రజనీకాంత్, బొంగోని శ్రీనివాస్, ఆళ్ళ సుమన్ రెడ్డి, కట్కూరి సమ్మిరెడ్డి, రాహుల్, సొల్లు రంజీత్, తోట శ్రీనివాస్, ఐలయ్య, రఫీక్, మనోజ్, శ్రీనివాస్, సుమంత్, వీరయ్య, నర్సింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

కొడిమ్యాల ప్రభాత వార్త:



కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ నూతనంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కుటుంబ సభ్యులతో కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకొని రాగా బృందావనం రిసార్ట్‌లో కొడిమ్యాల సంగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ లు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కొండగట్టు ఆలయ డైరెక్టర్ ఒల్లాల లింగాగౌడ్, తిరుమలాపూర్ ఎంపిటిసి బసనవేని మహేష్, నాయకులు గంగుల మల్లేష్ యాదవ్, అంబటి తిరుమలేష్, అబ్దుల్ శుఖూర్, పాశం రాజ్‌పాల్, చల్‌పల్లి హరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కుల బహిష్కరణకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### -ఆర్డీఓ వినోద్‌కుమార్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



కుల బహిష్కరణకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీఒ వినోద్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో యాదవ సంఘం నుండి కుల బహిష్కరణ చేసినట్లు నక్క పద్మ ఫిర్యాదు మేరకు ఆర్డీఒ వినోద్‌కుమార్ ఆత్మకూర్ గ్రామ పంచాయితీలో శనివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు, ఫిర్యాదుదారుల నుండి వాంగ్మూలం తీసుకుని, వివాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. నక్క పద్మ ఇంటి వద్ద గల ఖాళీ స్థలం విషయంలో కుల పెద్ద మనుషులు చెప్పినట్లు వినకుంటే కుల బహిష్కరణ చేసారాని ఆమె తెలిపారు. వివాద స్థలాన్ని తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఒ బీమేష్‌రెడ్డితో కలిసి ఆర్డీఒ పరిశీలించి...స్థల పత్రాల ప్రకారం విచారణ చేయాలని ఎంపిడిఒకు సూచించారు. స్థల వివాదాలుంటే సంబంధితాధికారులకు ఫిర్యాదు చేయాలి కానీ ఇలా పంచాయితీలు పెట్టి కుల బహిష్కరణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, ఆర్ఐ ఉమేష్, సర్పంచ్ చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, ఉపసర్పంచ్ నేరెళ్ళ శ్రీధర్, ఎంపిటిసి తుమ్మల పుష్ప రాజరెడ్డి, కార్యదర్శి వినితలు పాల్గొన్నారు.

## జమ్మికుంట మార్కెట్ కమిటి చైర్మన్‌గా అంబాల లతకు అవకాశం కల్పించాలి

### - దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నా సతీమణి అంబాల లతకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ గణపతిలకు దళిత రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ.... జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా మహిళా రిజర్వేషన్ కావడం వలన నా సతీమణికి అన్ని అర్హతలు ఉన్నాయని, తెలంగాణ ఉద్యమం 2001న రైతు నాగిలి గుర్తు నుండి నేటి వరకు కూడా తెలంగాణ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తున్నానని తెలిపారు. కళాకారునిగా డప్పు కొడుతూ ఆటపాటలతో దరువేస్తూ తెలంగాణ ఉద్యమంలో ఒక ఉద్యమకారునిగా అహర్నిశలు కష్టపడుతూ నా వంతు పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఒక చిత్రకారునిగా (ఆర్టిస్ట్)గా కమలాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ గుర్తు గ్రామ గ్రామాన వాల్ రేటింగ్ చేస్తూ ప్రచారం చేయడంలో క్రియాశీల పాత్ర పోషించానన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ ధూంధాంల ద్వారా ఊరు ఊరునా ప్రజలను చైతన్యం చేస్తూ వివిధ ఛానల్లో, పత్రికలలో ప్రచారం చేయడమే కాకుండా 2009 మళ్ళీ దశ ఉద్యమం కోసం దేశ రాజధాని ఢీల్లీలోని జంతర్ మంతర్ వద్ద నియోజకవర్గం నుండి సుమారు 500 మంది జర్నలిస్ట్‌లను తీసుకువెళ్ళి ఉద్యమానికి క్రియశీల పాత్ర పోషించడం జరిగిందన్నారు. కావున అన్ని అర్హతలు ఉన్న నా సతీమణి అంబాల లతకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

### చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

ప్రభాతవార్త,గంగాధర.



నిరుపేదలకు ఆపన్న హస్తంగా ముఖ్య మంత్రి సహాయనిధి ఉపయోగ పడుతుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవింకర్ అన్నారు. గంగాధర మండలంలో 91 మంది లబ్దిదారులకు 21లక్షల 98వేల చెక్కులు శనివారం పంపిణి చేశారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ అనా రోగ్యంతో బాధ పడుతున్న నిరుపేదలకు వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి అందిస్తూ ఆదు కుంటు న్నారని అన్నారు.. ఈకార్యక్ర మంలో టిఆర్ఎస్ మండా లధ్యక్షులు మేచినేని నవీన్‌రావు గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల్లో అమ్ ఆద్మీ పార్టీ కీలక భూమిక

**-పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ మాలెం మధు**

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ కీలక భూమిక పోషిస్తుందని రాష్ట్ర ప్రజలు ఆమ్ ఆద్మీ పాలనవైపు మొగ్గు చూపుతున్నారని ఆమ్ ఆద్మీపార్టీ పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ మాలెం మధు అన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆమ్ ఆద్మీపార్టీ నాయకుడు కేజ్రీవాల్ పాలనను ఢిల్లీలో చూసిన ప్రజలు పంజాబ్‌లో ఆమ్ ఆద్మీపార్టీకి అవకాశం ఇచ్చారని అదేవిధంగా త్వరలో జరగబోయే గుజరాత్ ఎన్నికల్లో కూడ ఆమ్ ఆద్మీపార్టీకి విజయ అవకాశాలు ఉన్నాయని ఇంటలీజెన్స్ అధికారులు బహిర్గతం చేశారని ఆయన అన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ పాలనలో ప్రజలకు ఉచిత విద్యా, వైద్యం అదేవిధంగా ఉచిత రేషన్ సరుకులు డెలివరి, 300 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందిస్తు ప్రజల అభివృద్దే ధ్యేయంగా పనిచైస్తున్న కేజ్రీవాల్ నాయకత్వాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సామాన్యుడు పరిపాలన చేసేవిధంగా అధికారాన్ని ప్రజలు అందించాలన్నారు. పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని ధన, అధికార దాహంతో ప్రజల ఓట్లను కొనుగోలు చేస్తున్నారని రాష్ట్రంలో నిరుద్యోగులను తాగుబోతులను తయారు చేస్తున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని అదేవిదంగా కేంద్రంతో బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధిచెప్పటానికి సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. మరోసారి అధికారం కోసం కెసిఆర్ చేస్తున్న కుటిల రాజకీయాన్ని చైతన్యవంతులైన ప్రజలు, విద్యార్థులు, మేదావులు, రైతులు తిప్పికొట్టాలని ఆయన అన్నారు. ఈ సమావేవంలో ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు మల్లికార్జున్, బూడిద తిరుపతి, సర్వర్, విరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రులతో సమావేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:




మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామ జెడ్పీపిహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరిని పాఠశాలకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని ప్రతి పిల్లవాడిని ఇంటికి వచ్చక ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను హోంవర్క్ సరిగ్గా చేస్తున్నారా లేదా గమనించాలని తల్లిదండ్రులను కోరారు. అలాగే గ్రేటర్ టైగర్ తెలంగాణ సొసైటి వారి ఆధ్వర్యంలో పాఠశాలకు డిజిటల్ క్లాస్ కోరాకు టీవిని, ఇంటర్నెట్ కనెక్షన్ అందంజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గిళ్ళ తుక్కారంగౌడ్, ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియంక, ఉపాధ్యాయులు, గ్రేటర్ టైగర్ తెలంగాణ సొసైటి జనరల్ సెక్రటరీ బత్తిని నవీన్ గౌడ్, వార్డుసభ్యులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామార్శించిన యూత్‌కాంగ్రెస్ నాయకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన యూత్‌కాంగ్రెస్ కార్యకర్త కొండ లోకేశ్ కుటుంబసభ్యులను శనివారం మండల యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరామార్శించారు. ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్ అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అండగా ఉంటాడని ఎవరు ఆధైర్యపడవద్దని త్వరలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు లోకేశ్ కుటుంబాన్ని పరామార్శిస్తాడని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 50కిలోల బియ్యం బస్తాను అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, మాజీ ఎంపిటిసి కుడుదుల వెంకన్న, జిల్లా సోషల్‌మీడియా అధ్యక్షుడు ఆరెల్లి కిరణ్‌గౌడ్, యూత్ నాయకులు పోగుల సాగర్, సోగుల మహేందర్, గువ్వల ప్రశాంత్, ఎరుకల మోహన్‌సాయి, వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రక్కృతి వనంపై ఫిర్యాదు

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని అతిపెద్ద గ్రామం ఇటిక్యాల్‌లో ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని, గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీడీఓకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్‌కు గత రెండు సంవత్సరాల నుండి విన్నవించుకున్నా పట్టించకోకపోవడంతో ఎంపీడీఓకు పలుమార్లు వినతి చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు పల్లె ప్రకృతి వనం నిర్వహించకపోవడానికి కారణాలు తెలుపాలని వినతిపత్రం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏలేజి జలేందర్‌రెడ్డి, భయ్యని అంజి, సుంకిసాల సత్యంగౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఏకరూప దుస్తులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల కిషన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిషన్ మాట్లాడుతూ విద్యార్థులకు రెండో విడతలో దుస్తుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం

కోరుట్ల, ప్రభాతవార్త



మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని టీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కోరుట్ల నియోజకవర్గ ఎమెమ్మెల్యే, పుట్టపాల ఇంచార్జీ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని పుట్టపాక గ్రామానికి చెందిన చేనేత కార్మిక కుటుంబాలతో పుట్టపాక ఇంచార్జీ, ఎమెమ్మెల్యే విద్యాసాగర్‌రావు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కుటుంబాలకు, కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని, చేనేత వస్త్రాలపై జీఎస్టీ తొలగించిందని, చేనేత వస్త్ర ముడు సరుకులపై 50శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో చేనేత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్‌లు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా వాహిని జిల్లా అధ్యక్షునిగా నరసింహామూర్తి

కోరుట్ల, ప్రభాతవార్త



బ్రాహ్మణ సేవావాహిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు రఘుకిరణాచార్యులు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిపికే ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పేద విద్యార్థులకు కరోన సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క బ్రాహ్మణునికి బ్రాహ్మణ పరిషత్ ద్వారా వచ్చే పథకాలు అందరికీ అందేలా చూస్తామని పరిషత్ పథకాల గురించి అవగాహన కల్పించేందుకు త్వరలో కరీంనగర్ జిల్లా అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలు త్వరగా అందించేందుకు జిల్లా కమిటీలు సహకారం స్థానికులు బ్రాహ్మణులకు అందేందుకు కృషి చేస్తారని స్థానిక బ్రాహ్మణులు వారిని సంప్రదించాలని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ముడుంబై కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ద్వారా వచ్చే సేవా కార్యక్రమాలు త్వరగా స్థానిక బ్రాహ్మణులకు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం బ్రాహ్మణ సేవా వాహిని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల నర్సింహమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మున్సిపల్ కార్మికులకు ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మున్సిపాలిటిలో పనిచేస్తున్న కార్మికులకు 7నెలల నుండి ఏరియర్స్ రావల్సి ఉందని అదేవిధంగా వారికి గత కొన్నినెలల నుండి సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టలు ఇవ్వటం లేదని వాటిని వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు డిమాండ్ చేశారు. శనివారం మంథని జూనియర్ కళాశాల మైదానం ఆవరణలో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు బట్టలు ఇవ్వక పోవటంతో ఒకే డ్రస్సుతో విదులకు హాజరుకావల్సి వస్తుందన్నారు. కార్మికులకు ఎన్ఎంఆర్ పద్దతిలో వేతనాలు అందటం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కార్మికులకు రావల్సిన ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని వీటితో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 30నన సులా_నాబాద్‌లో నిర్వహించే మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటసా ్వమి, సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్, నాయకులు బాబు రవితో పాటు కార్మికులు వడ్లకొండ రాజయ్య, సిఆర్‌ఎఫ్ గట్టయ్య, కన్నూరి శ్రావణ్, చిప ్రకుర్తి చందు, మల్లేశ్ పాల్గొన్నారు.

## జడ్పీటీసీ కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త

కథలాపూర్ మండల జడ్పీటీసీ సభ్యుడు నాగం భూమయ్య కూతురు వస్మిత ఇటీవల మృతి చెందిన సంఘటన తెలిసిందే. కాగా ఆయన కుటుంబాన్ని రాజన్న సిరిసిల్లా జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ న్యాలకొండ అరుణరాఘవరెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట రుద్రంగి జడ్పీటీసీ గట్ట మీనయ్య, కోనరావుపేట్ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్‌రావు, తెరాసా సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, కోనరావుపేట్ ఫాక్స్ చైర్మెన్ బండ నర్సయ్య, సర్పంచ్‌లు పోకల సంతోష్, సురేష్, నాయకులు రమేష్

# జగిత్యాల వార్త

## బీర్‌పూర్ మండలంలో గురుకుల పాఠశాల లేక విద్యార్థులకు ఇబ్బందులు

**మంజూరై 5 సంవత్సరాలు గడుస్తున్న పాఠశాలకు నోచుకోని వైనం**
**ఇకనైనా పాఠశాలకు అనుకూలమైన స్థలం కేటాయించాలని**
**విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన**

బీర్‌పూర్,ప్రభాతవార్త :

బీర్‌పూర్ మండలంలో గత 5 సంవత్సరాల క్రితం గురుకుల పాఠశాల మంజూరు కాగా, పాఠశాలకు అనుకూలమైన స్థలం లేక మెట్పుల్లి మండలం ఐలాపూర్‌లో నిర్వహిస్తున్నారు. అక్కడ ఉన్న భవనం సరిపోక ప్రస్తుతం మెట్పల్లికి మార్చడం జరిగింది. ఇప్పటికి కూడా బీర్‌పూర్ పేరుపైనే గురుకుల పాఠశాల నడుస్తుంది బీర్‌పూర్ మండలం లోని, వేరే మండలాల నుండి గురుకుల పాఠశాలకు దాదాపు 6 వందల పైచిలుకు విద్యార్థులు కొనసాగిస్తున్నారు. ఈ తరుణంలో విద్యార్థులు సుదూర ప్రాంతాల్లో చదువుకోవడం జరుగుతుంది. విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల వద్దకు వెళ్లి చూడాలన్నా కష్టంగా మారిందని ఇదే గురుకుల పాఠశాల బీర్‌పూర్ మండలంలో ఉంటే ఎంతో ప్రయోజ నంగా ఉంటుందని విద్యార్థులకు కూడా దూర భారం తగ్గు తుందని, మండలంలోని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయ పడు తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మండలంలోని నాయకులు పార్టీలకు అతీతంగా కలిసి పై స్థాయి నాయకుల వద్దకు తీసుకువెళ్లి అధికారులు గురుకుల పాఠశాల భవనానికి కావలసిన స్థలంను కేటాయించి బీర్‌పూర్ మండలానికి మంజూరైన గురుకుల పాఠశాలను తిరిగి రప్పించాలని పిల్లల తల్లిదండ్రులు మండలంలోని ప్రజలు, నాయకులను, అధికారులను కోరుతున్నారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులు మిన్న

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



శ్రీ భక్త మార్కాండేయ స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో, నవ సమాజ నిర్మాణంకై విజ్ఞానం విద్యార్థులలో ఉంటుందని విశ్వాసంతో పేదలకు అత్యవసర సమయంలలో సహాయం అందించుటకై ఒక స్వచ్ఛంద సేవా సమితిని జగిత్యాలలో నెలకొల్పారు. ఇట్టి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున బుగ్గారం మండలానికి చెందిన కీశే కస్తూరి రవి నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండటానికి శ్రీ భక్త మార్కాండేయ స్వచ్ఛంద సేవా సమితి ద్వారా 10 వేల రూపాయలు చెక్కు, దాతల సహాయంతో రూ.25 వేల 620 రూపాయలు సర్పంచ్ మూల సుమలతశ్రీనివాస్, బుగ్గారం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బాలపెల్లి లక్ష్మణ్, ఉపాధ్యాక్షులు దూస మహేష్, వార్డు మెంబర్ చెట్పల్లి లతాప్రభాకర్, జగిత్యాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, చేతుల మీదుగా అందించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు, చిలుకమారి శ్రీనివాస్, కార్యనిర్వాహక సభ్యులు కోక్కుల సుదర్శన్, సంగీత, శ్రీనివాస్, మానుపూరి శ్రీనివాస్, కోమాకుల సుదర్శన్, వేముల శంకర్, మల్లేషం, అలిశెట్టి స్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలంటూ తహసీల్దార్‌కు వినతి

ప్రభాతవార్త,గంగాధర.



గంగాధర మండలంలో పనిచేస్తున్న ప్రింట్ మీడియా జర న్లలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలలంటూ మండల తహసీల్దార్ శ్రీనివాస్‌కు శనివారం మండల జర్నలిస్టులు వినతి పత్రం సమర్పించారు. ప్రింట్ మీడియాలో సంవత్స రాలుగా పనిచేస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వ హాయంలో ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల జర్నలిస్టులు బేతి గంగాధర్, జోగు రాజేశం, శ్రీరాం రవిందర్, గంగాధర రాజేశం, మల్లేశం తదితరులు ఉన్నారు.

## గ్లోబల్ వాష్ డే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో గ్లోబల్ వాషింగ్ డే కార్యక్రమం శనివారం మున్సిపల్ అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ మీర్జా పసహత్ అలీ మాట్లాడుతూ చేతులను సబ్బుతో శుభ్రంగా కడుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. 7 సూత్రలును వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రఘు, శానిటరి హెల్త్ అసిస్టెంట్ సుకుమార్, ఐటిసి వావ్ ప్రోగాం కో ఆర్డినేటర్ ప్రశాంత్, స్కూల్ ప్రిన్సపల్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

**టీఆర్‌టీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్ డిమాండ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఏళ్ల తరబడిగా ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు లేక ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకపోవడంతో విద్యారంగం సంక్షోభంలోకి వెళ్లిందని టిఆర్‌టీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోజున స్థానిక జగిత్యాల అర్బన్ మండలంలో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ రెగ్యూలర్ ఎంఈఓలు, డిప్యూటీ ఈవోలు, డీఈవోలు లేక పాఠశాలల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ఒక ఎస్టీటీ ఉపాధ్యాయుడు అదే క్యాడర్లో పదవీ విరమణ చేయవలసి రావడం చాలా దురదృష్టకరమన్నారు. ఇప్పటి ప్రభుత్వం అన్ని క్యాడర్లకు చెందిన ఉపాధ్యాయులకు వెంటనే బదిలీల, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అర్బన్ అధ్యక్షులు యం. కర్నాకర్, ప్రదాన కార్యదర్శి సమీయుద్దిన్, తిరుపతి, ఫణిభూషన్, రవీంధర్ పాల్గొన్నారు.

## మహిళ రైతుల ఉత్పత్తిదారుల జనరల్ బాడీ సమావేశం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం గుండ్లపల్లి రైతు వేదికలో ఓదెల మల్లిఖార్జున స్వామి మహిళ రైతు ఉత్పత్తి దారుల సంస్థ జనరల్ బాడీ మీటింగ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాబార్డ్ డిడిఎమ్ అనంత్ మాట్లాడుతూ.... ఎఫ్‌పిఓలో చేరే సభ్యులు 1500 వాటా ధనం చెల్లిస్తే దానికి ఈక్విటీ గ్రాంట్ ప్రతి సభ్యునికి 1500 చొప్పున కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నదని తెలిపారు. ప్రతి పిఎఫ్ఓ 300 వరకు చేరితే ప్రభుత్వం నుండి సబ్సిడీ రుణాలు అందుతాయని తెలిపారు. అలాగే పిఈఎస్ (ప్రతాప్ ఎడ్యుకేషన్ సొసైటి) చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతులు ఐక్యమత్యంగా ఉండటానికి సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించి ఇస్తే ఆందరూ ఆరోగ్యవంతంగా ఉంటారని, దానికోసం నా వంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి సర్పంచ్ తిరుపతి రెడ్డి, పిట్టల ఎల్లయ్యపల్లి సర్పంచ్ పిట్టల సరిత, రైతు బంధు సమితి గ్రామ కన్వీనర్ ఆరెల్లి మొండయ్య, జిల్లా డైరెక్టర్స్ కందుల సదాశివ, పిట్టల రవి కుమార్, ఏఈఓ సతీష్, సంస్థ ఎండి. ఆది స్వాతి, బోర్డ్ డైరెక్టర్స్, దాదాపు 200 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

## తపాల శాఖ వినూత్న పథకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త;



తపాల శాఖ, ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ప్రమాద జీవిత భీమా పథకం అమలు చేసిందని సిరిసిల్ల పోస్టల్ అధికారి శ్రీనాథ్ రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్కువ ప్రమీయంతో ప్రమాద భీమా పమాద భీమా పథకాన్ని ప్రవేశ పెట్టిందని ఈ అవకాశన్ని స్వదినియెగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగం పోలీస్ డిపార్టుమెంట్, మిలట్రి అనుబంద సంస్థలు, మైనింగ్, ప్రొపెషన్ డ్రైవర్స్ ఈ పాలసికి అర్హులు కాదని తెలిపారు. 399 రుపాయలతో తపాలశాఖ ఇండియా పోస్టల్ బ్యాంక్ ద్వారా అమలు చేయడం జరిగిందన్నారు. 10 లక్షల ప్రమాద భీమా పొందవచ్చని అన్నారు. 18,65 సంవత్సరాల వయస్సు వారు చేసుకోవచ్చని తెలిపారు. పోస్టల్ కార్యాలయంలో వివరాలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.

## బస్సు పాస్‌ల పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త;



పట్టణంలోని గీతనగర్ ప్రభుత్వ పాఠశాలలోని గ్రామిణ విద్యార్థిని, విద్యార్థులకు శనివారం లగ్గిశెట్టి శ్రీనివాస్ బస్‌పాస్‌లను అందించారు. ఈ సందర్భంగా లగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామల నుండి వచ్చే 200మందికి ఉచితంగా బస్‌పాస్‌లను అందించడం జరిగిందన్నారు. ట్రస్ట్ ద్వారా వివిద సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాలకు విధమైన మౌళిక వసతులకు సహాయం చేస్తానాని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిలు భాగ్యరేఖ, పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిండెంట్ గోనె ఎల్లప్ప, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సనుగుల గ్రామంలో వైద్య శిబిరం

చందుర్తి, ప్రభాతవార్త :



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చందుర్తి మండలం సనుగుల గ్రామంలో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర ్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉత్తర తెలంగాణలోనే ముగ్గురు గుండె వైద్య నిపుణులను కలిగివుండి ఎల్లవేళలా అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రి మెడికవర్ అన్నారు. ఈ సందర్భంగా వంద మందికి ఈసీజీ, బిపి, షుగర్, పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో వైద్యులు నిఖిల్, కిరణ్, తెరాస గ్రామశాఖ అధ్యక్షులు లింగంపల్లి రాజం, గ్రామీణ వైద్యులు రాజు, మహిపాల్, శ్రీనివాస్, గంగయ్య, శ్రీనివాస్, సతీష్, శేఖర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత, స్వర్గీయ డా.ఎపిజె అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి టిఆర్ఎస్ శ్రేణులు పూలమాలవేశారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా.ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రజలకు అవగాహన ఉండాలని, భారత సర్వ సమాగ్ర అభివృద్ధికి ఆయన తయారు చేసిన దార్శనిక పత్రం 2030 దిక్సూచి వంటిదన్నారు. ప్రపంచ స్థాయిలో ఒక విజ్ఞాన వేదిక కావాలని కలాం కలలు కన్నారాని గుర్తుకు చేశారు. ఫాదర్ ఆఫ్ ది మిస్సైల్ అన్న బిరుదును సంపాదించారాని ఆయన ఆశయాలను సాదించడానికి యువత కంకణం కట్టుకోవాలని పిలుపు నిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో టిఆర్ఎస్ పట్టణా ధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, నాయకులు, కార్యకర్తలు, ఉపా ధ్యాయులు బిల్ల రాజేంధర్, మనోజ్ కుమార్, వెంకయ్య, తూం మధు బాబు, అంజయ్య, గట్టయ్య, శరణ్య, జూ.అసిస్టెంట్లు అన్వేష్, లక్ష్మి నారాయణ, బాబు, తదితరులు పాల్గొన్నారు.



# కనగర్తిలో పోలీసు కళాబృందం ఆటా పాటా - అవగాహన కార్యక్రమం

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**



కరీంనగర్ పోలీస్‌కమీషనర్ వి. సత్య నారాయణ,డీఐజీ ఆదేశాలతో ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో శుక్రవారం పోలీసు కళాబృందం వారు ఆటా పాటా - అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎస్ఐ తోట తిరుపతి మాట్లాడుతూ గ్రామాలలో చాలా మంది మూఢనమ్మకాలను ఇప్పటికీ నమ్ముతున్నారని, మంత్రాల పేరుతో చెప్పే మాయ మాటలను నమ్మి మోస పోవద్దని, ముల్కల కాంతయ్య ఏఆర్ఎస్ఐ మ్యాజిక్ ద్వారా చక్కటి ప్రదర్శన ఇచ్చి మాయలు మంత్రాలు లేవని కళ్ళకు కట్టినట్లు చూపించారు. ముఖ్యంగా గ్రామాలు, పట్టణాలలోని యువత మత్తుకు బానిసలు అవుతున్నారని, గంజాయి, డ్రగ్స్, సిగరేట్‌లాంటి మత్తులకు దూరంగా ఉండి వారిని కన్న తల్లిదండ్రులకు పేరుతెచ్చేల ఎదగాలని కోరారు. అలాగే గ్రామాలలో తప్పకుండా సీసీ కెమెరాలను పెట్టాలని వాటివల్ల అర్ధరాత్రి దోపిడీలు, దొంగతనాలు జరగకుండా అరికట్టవచ్చునని సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్‌రైడ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని, ప్రతీ ఒక్కరూ హెల్మెట్‌లను ధరించి వాహనాలను నడపాలని, వేరొకరి నెంబర్ ప్లేట్‌ను టాంపరింగ్ చేయవద్దని, రాంగ్ రూట్‌లో వెళ్ళినా, ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించినా జరిమానాలు తప్పవని తెలియజేశారు. అంతేకాకుండా రోడ్లపై వరి కుప్పలు, మొక్కజొన్న కంకులను పోసి వాహనదారులకు ఇబ్బంది కలిగించకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఐ తోట తిరుపతితో పాటు గ్రామ సర్పంచ్ మట్టా రజిత వాసుదేవరెడ్డి, ఎంపిటిసి దరుగుల రమ భిక్షపతి, ఉప సర్పంచ్ ఆరె మహెందర్, కళాబృందం ఇన్‌చార్జ్ ఏఆర్ఎస్ఐ ముల్కల కాంతయ్య టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత 'ఆవ' విత్తనాల పంపిణీ

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాల రైతులు 20 మందికి ఉచిత 'ఆవ' విత్తనాలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలాస వ్యవసాయ పరిశోధన కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు రజినిదేవి, మధుకర్‌లు మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష చేయించి నేల స్వభావానికి తగిన పంటలు వేసినట్లయితే ఆధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. అధునిక వ్యవసాయ పద్ధతులను వివరించారు. అడిషనల్ డిఆర్‌డిఒ సుధీర్ మాట్లాడుతూ మహిళా సంఘాల్లోని చిన్న చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలలో చేరినట్లయితే ఆధునిక పద్దతులపై అవగాహన కల్పిస్తామని, ఉచితంగా విత్తనాలను వ్యవసాయ పరికరాలను అందజేస్తామని తెలిపారు. ఎస్ఇఆర్‌పి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మెట్‌పల్లి వ్యవసాయ ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయుటకు ప్రణాళికలు సిద్దం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేశం, ఎపిఎం విమెచన, సిసిలు లక్ష్మిరాజం, సూరయ్య, ఆశోక్, పురుషోత్తం, సిఈఓ హరీష్, సుజాత, మాధురిలు పాల్గొన్నారు.

## ఆర్టీసి చైతన్య కళాబృందం ఆధ్వర్యంలో కళా ప్రదర్శన

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

ప్రజల వద్దకే ఆర్టీసి అనే కార్యక్రమంలో భాగంగా ఆర్టీసి ఎండి ఆదేశాల



మేరకు మెట్‌ఫల్లి బస్‌డిపో మేనేజర్ లక్ష్మిప్రసూన, ఆసిస్టెంట్ మేనేజర్ రాజయ్య, ఎడిసి నాగన్న, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉపేందర్‌ల ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక భరతమాత విగ్రహం వద్ద ఆర్టీసి చైతన్య కళాబృందం వారిచే శుక్రవారం కళా ప్రదర్శన నిర్వహించారు. ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం, ప్రైవేట్ వాహనాల ప్రయాణం ప్రమాదకరమని తెలుపుతూ పాటలు పాడారు. ఆర్టీసి బస్సులను ఎలాంటి అడ్వాన్స్ లేకుండా కిరాయిలకు ఇస్తారాని, నిరుద్యోగ యువకులకు లైట్ వెహికల్ లైసెన్స్ కలిగి ఉంటే జగిత్యాల డిపోలో హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌లో శిక్షణ ఇచ్చి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిచి రాబోయే రోజుల్లో ఆర్టీసిలోనే ఉద్యోగ ఉపాధి కల్పించేటువంటి చక్కని పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. అనంతరం కార్గో ఇంచార్జ్ ఉపేంధర్ మాట్లాడుతూ ఆర్టీసి సంస్థ ప్రజలదని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉందని మనమంతా ఆర్టీసి బస్సులోనే సురక్షిత ప్రయాణం చేస్తామని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మండలంలోని సిరిపూర్ గ్రామ సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ అధ్యక్షతన గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధి హామీ కూలీలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సరైన సమయంలో మొక్కలకు నీరు పోస్తూ, పొదలు, ట్రీ గార్డులు సరిచేస్తూ ఉండాలని కోరారు. రోడ్ల పక్కన నాటిన మొక్కలకు నష్టం వాటిల్లకుండా గ్రామ ప్రజలు, రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఉంచాలని కోరారు.

## జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**




చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతి థులుగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించి గొప్ప స్థాయిలోకి రావాలని, విద్యార్థులకు కావల్సిన అన్ని సౌకర్యాలు కళాశాలలో ఉన్నాయని, కష్టపడి చదివి చక్కటి ఫలితాలను తేవాలని, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎస్సై దాస సుధాకర్ మాట్లాడుతూ ఇంటర్ చదువుచున్న విద్యార్థి దశలో మంచి అలవాట్లు చేసుకోవాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని దానిని సాధించటం కోసం నిరంతరం శ్రమించాలని కోరారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్‌రెడ్డి, జిల్లా ఇంటర్ విద్యాధికారి రాజ్యలక్ష్మి, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, కళాశాల అధ్యాపక బృందం సంపత్, గోవర్దన్, జనార్దన్, మల్లారెడ్డి, కృష్ణమోహన్, లింగం, అనిత, కవతి, మమత, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## కుల రాజకీయం చేస్తున్న బిజేపి

**చొప్పదండి ప్రబాతవార్త:**

భారతీయ జనతాపార్టీ కుల రాజకీయం చేస్తుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. కులాల మతాలతో రాజకీయం చేయడం బిజేపి దిగజారుడుతానానికి నిదర్శనమని అన్నారు. మాజీ ఎంపి బుర నర్సయ్య గౌడ్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజేపిలో చేరడంతో ఆయన మాట్లాడారు. కెసిఆర్ దయతోనే పదవులు పొంది స్వార్థం కోసం వేరే పార్టీలోకి వెళ్లడం వారికే చెందుతుందని అన్నారు. బహుజనుల సపోర్టు ఎప్పుడు కెసిఆర్‌కే ఉంటుందని అన్నారు. మునుగోడులో నోట్ల కట్టలతో డిల్లీ వ్యాపారులు దిగారని ఆరోపించారు. పేదోడికి అన్నం పెడుతున్న కెసిఆర్‌ను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు కుట్రపన్నుతున్నాయని అన్నారు. మునుగోడు ప్రజలు టిఆర్ఎస్ అభ్యర్థిని అదిక మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు.

## అబ్దుల్ కలాం సేవలు చిరస్మరనీయం

### -ట్రస్మా కోశాధికారి తమ్మడి కనకరాజు

**చొప్పదండి ప్రబాతవార్త:**



భారత మాజీరాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాం సేవలు ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయనిట్రస్మా మండల కోశాధికారి తమ్మడి కనకరాజు అన్నారు. ఈ మేరకు మండల పరిదిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన అబ్దుల్ కలాం జయంతి వేడుకలలో మాట్లాడారు. ఆయన ఆశయాలను నేటి విద్యార్థులు సాధించాలని సూచించారు. అబ్దుల్ కలాంకు చిన్నపిల్లలంటే ఎంతో ఇష్టమని అన్నారు. మామూలుగా పేపర్ వేసే బాయ్ నుండి సాంకేతిక నిపుణిగా భారత రాష్ట్రపతిగా ఎదిగిన మహానుబావుడు అయన అని అన్నారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు అకలింపు చేసుకుని అదర్శంగా నిలువాలని అన్నారు. ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలోపాఠశాల ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**చొప్పదండి ప్రబాతవార్త:**

మండలంలోని సిఎవ్ఆర్ఎఫ్ లబ్దిదారులకు శాసన సభ్యులు సుంకె రవిశంకర్ చెక్కులను అందజేశారు. ఈ మేరకు బూర్గుపల్లిలోని ఆయన నివాసంలో 31మంది లబ్దిదారులకు 9,30,500 రూపాయల చెక్కులనుఅందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అపదలో ఉన్నవారికి అపద్బందులా అదుకుంటుందని అన్నారు. సిఎవ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణిలో చొప్పదండి నియోజకవర్గం అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ కమిటి డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, టిఆర్ఎస్ పార్టీ మాజీ అద్యక్షులు గడ్డం చుక్కారెడ్డి, గ్యాజంగి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## చేతుల శుభ్రతతోనే ఆరోగ్య భద్రత

### - నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.



చేతుల శుభ్రతతో ఆరోగ్య భద్రత ఉంటుందని రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డేను పురస్కరించుకొని నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేతులు శుభ్రంగా ఉంటేనే సాధారణంగా సంక్రమించే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. ఈ సందర్భంగా చేతులను మామూలుగా కాకుండా సబ్బుతో శుభ్రంగా ఎలా కడగాలో తాను స్వయంగా కడుక్కొని చూపించారు. హ్యాండ్ వాషింగ్ డేను పురస్కరించుకొని చేతులు శుభ్రం చేసుకోవడంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి రామగుండం నగర పాలక సంస్థ ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌ను బహిరంగ ప్రదేశాల్లో, విద్యా సంస్థల్లో ప్రదర్శించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జనగామ కవిత సరోజిని, కొలిపాక సుజాత, శంకర్ నాయక్, బాలరాజ్‌కుమార్, కన్నూరి సతీష్, ఐత శివ కుమార్, దాతు శ్రీనివాస్, సాగంటి శంకర్, నాయకులు సలీం, నీల గణేష్, డిప్యూటీ కమీషనర్ నారాయణ రావు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

---

## కోల్ ఇండియా క్రీడాకారులను అభినందించిన జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కోల్ ఇండియా సాంస్కృతిక పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ తన ఛాంబర్‌లో శనివారం అభినందించారు. ఈ నెల 12, 13వ తేదీల్లో భూపాలపల్లి ఏరియాలో జరిగిన సింగరేణి స్థాయి సాంస్కృతిక పోటీల్లో ఆర్జీ 1, 2 క్రీడాకారులు బహుమతులు సాధించారు. కవ్వాలి పోటీలో ఆర్జీ 2కు మొదటి స్థానం, ఆర్కెస్ట్రాలో ఆర్జీ 1, 2కు మొదటి స్థానం లభించింది. గెలుపొందిన క్రీడాకారులు మహానంది కోల్ ఫీల్డ్స్, ఒరిస్సాలో జరిగే పనోటీలకు సింగరేణి జట్టు తరుపున పాల్గొననున్నారు. ఇదే స్ఫూర్తితో సాంస్కృతిక పోటీలలో కూడా కంపెనీ పేరు నిలబెట్టాలని ఆయన ఆకాక్షించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిల శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, స్పోర్ట్స్ ఆనరబుల్ సెక్రటరీ సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ బెక్కం రవి తదితరులున్నారు.

---

## మున్సిపల్ కమీషనర్ కు సన్మానం

సుల్తానాబాద్,ప్రభాతవార్త



సుల్తానాబాద్ మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా బాధ్యతలు స్వీరించిన కొండ్ర నరసింహా ను శనివారం మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు గొట్టం మల్లయ్య, దున్నపోతుల రాజయ్య, చింతల రాజు,రఫీక్, అమిరిశెట్టి తిరుపతి, నన్ను, వర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో లక్ష్యాలను సాధిస్తే ఉజ్వల భవిష్యత్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో ప్రతీ ఒక్కరూ రక్షణతో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ అన్నారు. 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకొని ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ, 11వ గనులపై శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం కల్వల నారాయణ హాజరై మాట్లాడుతూ రక్షణ వారోత్సవాలను ప్రతీ సంవత్సరం నిర్వహించుకోవడం మనం రక్షణపై మరిచిపోకుండా గుర్తుచేసేందుకు ఈ పక్షోత్సవాలు ఒక సమీక్షలాగా ఉంటాయని అన్నారు. చేసే చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని, రక్షణపై అవగాహనతో పనలు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని అన్నారు. తదనంతరం రక్షణ కమిటీ సభ్యులతో జిఎం కల్వల నారాయణ గనుల్లోకి దిగి రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా రక్షణపై కార్మికులకు ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిఎం క్వాలిటీ రామగుండం రీజియన్, కన్వీనర్ కె.వెంకటేశ్వర్ రావు, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎన్.వెంకటేశ్వర్ రావు, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, ప్రాజెక్ట్ అధికారి ఎస్.చంద్రశేఖర్, ఏజంట్ చిలక శ్రీనివాస్, మెనేజర్ గోవింద రావు, నెహ్రూ, రాందాస్, ఫిట్ సెక్రటరీ దాసరి నర్సయ్య, మల్లయ్య, నాయిని శంకర్, సంక్షేమాధికారి గణేష్, రవీందర్, రక్షణ కమిటీ మెంబర్స్ వి.శ్రీనివాస్, మురళీక్రిష్ణ, శ్రీనివాసులు, ఓం ప్రకాష్, అమర్నాథ్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

---

## విధిగా చేతులు శుభ్రపరుచుకోవాలి



సుల్తానాబాద్,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ విధిగా చేతులు శుభ్రపరుచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత అన్నారు. గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ను పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య సిబ్బందికి చేతులు శుభ్రపరుచుట గురించి ఆరోగ్య అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అన్నిరకాల వైరస్ క్రిములు, వైరస్ లను దూరంగా ఉంచుటకు చేతులు శుభ్రపరుచుకోవాలని, భోజనానికి ముందు తరువాత చేతులు కడుక్కోవాలని తెలిపారు. కరోనా మహమ్మారి కారణం గా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం అలవాటు చేసుకున్నారని, బయటకు వెళ్తే మాస్కు ధరించాలని, చేతులు కడుక్కోవాలనే నిబంధనల వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు వాటిపై అవగాహనా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కొండ్ర నరసింహ, వార్డ్ కౌన్సిలర్లు కూకట్ల గోపి, దున్నపోతుల రాజయ్య, పసెడ్ల మమత సంపత్, నిషాద్ రఫీక్, పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి, చింతల సునీతరాజు, గోట్టం లక్ష్మీమల్లయ్య, స్టాఫ్ నర్స్ కనకతార, పారిశుధ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

---

## చందాలు కట్టాలని కార్మికులపై ఒత్తిళ్లు.?

రామగిరి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలోని ఓ ట్రేడ్ యూనియన్‌లోని కొందరు నాయకులు (ఆఫీస్ క్లర్క్‌లు) కార్మికులపై ఒత్తిడ్డిని పెంచుతున్నారని కార్మికుల్లోంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలోని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో ఒక కార్మిక సంఘంలోని కొందరు నాయకులు (ఆఫీస్ క్లర్క్‌లు) డ్యూటీలో ఉండి దర్జాగా కార్మికులతో యూనియన్ చందాలు రాయిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఇష్టలేని కార్మికులు పలువురు చందా కట్టమని అంటే ఆ ట్రేడ్ యూనియన్‌లోని కొందరు నాయకులు (ఆఫీస్ క్లర్క్‌లు) తమ వ్యక్తి గత ఫైల్ (వేల్ఫర్ సంబంధిత) తమ వద్దనే ఉంటుందని, తమ పూర్తి వివరాలు తమ నుంచి పొందాల్సి ఉంటుందంటూ చందాలు కట్టలేని కార్మికులతో బెదిరింపుగా మాట్లాడుతున్నారని కార్మికులు గుసగుసలాడుతున్నారు. మరీ ఈతంతుపై గనిఅధికారులు, గుర్తింపు సంఘం నాయకులు ఏం చేస్తున్నారో ఇలా బలవంతంగా చందాలు కట్టాలని అడుగుతున్న వారిని ఏలా కట్టడి చేస్తారో చూడాలి

## రైతులందరూ వ్యవసాయ పరికరాలను వినియోగించుకోవాలి

### సిహెచ్‌సి సెంటర్ ప్రారంభించిన జెడ్పి చైర్మెన్ మధు

రామగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త



రైతులందరూ వ్యవసాయ పరికాలను వినియోగించుకోవాలని జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ అన్నారు. రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో శనివారం కాస్ట్ హైరింగ్ సెంటర్(సిహెచ్‌సి)ను మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణతో కలిసి జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా డిఆర్‌డిఏ పర్యవేక్షణలో గ్రామా సమైక్య సంఘం ఆధ్వర్యంలో రూ.10 లక్షల వ్యవయంతో ప్రారంభించిన కాస్ట్ హైరింగ్ సెంటర్(సిహెచ్‌సి) రైతులకు సంబంధించిన వ్యవసాయ పరికరాలు స్పేయర్లు, డ్రమ్మ సీడర్లు, గడ్డికోసే యంత్రాలు తదితర ఉన్నాయని వీటన్నింటిని రైతులందరూ కొనుగోలు చేయ్యలేరని అందుకే గ్రామా సమైక్య సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేసి రైతులకు కావాల్సిన పరికరాలను తక్కువ అద్దె ప్రాతిపధికన ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ, ఎంపిపి ఆరెల్ళి దేవక్క, మండల పార్టీ అధ్యక్షులు శెంకేషి రవిందర్, ఉప సర్పంచ్ సత్యరెడ్డి, స్థానిక ఎంపిటీసీ, అధిక సంఖ్యలో తదితర నాయకులున్నారు..

---

## వేతనాలు, ఏరియర్స్ వెంటనే చెల్లించాలి



రామగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న సెక్యూరిటీగార్డుల వేతనాలను, ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకన్న డిమాండ్ చేశారు. రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న సెక్యూరిటీగార్డులతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గార్డులకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన మాట్లాడుతూ ప్రతి నెల కార్మికులకు వెతనాలు చెల్లించాలని సర్క్యులర్ ఉన్నప్పట్టికీ ఆర్జీ3 ఏరియాలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే సెప్టెంబర్ నెల వేతనాలతో పాటు వారికి రావాల్సిన ఏరియర్స్‌ను చెల్లించే విధంగా యాజమాన్యం ప్రతేక్య శ్రద్ధను తీసుకోవాలన్నారు. లేని పక్షంలో విధులను బహిష్కరిస్తామని ఆకుల వెంకన్న హెచ్చరించారు.

---

## జిడికె 7ఎల్ఇపిపై ప్రజాభిప్రాయ సేకరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



జిడికె7ఎల్ఇపి మైన్ పర్యావరణ అనుమతుల ప్రజాభిప్రాయ సేకరణపై ఏరియా ముఖ్య అధికారులతో జిఎం ఎ.మనోహర్ శనివారం సమీక్ష నిర్వహించారు. నవంబర్ 3వ తేదీన జిడికె7 ఎల్ఇపి గని ఆవరణలో నిర్వహించనున్న పర్యావరణ అనుమతులపై, ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చే అతిథులకు, ప్రజా ప్రతినిధులకు, యూనియన్ నాయకులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటానికి విభాగాల వారీగా అధికారులు చేయాల్సిన పనులు తదితర విషయాలపై చర్చించారు. పీవో మోహన్ రెడ్డి, వికెపి పీవో శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్యావరణాధికారి రాజారెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, రెస్క్యూ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎంవిటిసి మెనేజర్ శ్రీ రంగారెడ్డి, జిడికె7ఎల్ఇపి మెనేజర్ నీలేష్ మహేంద్ర, ఫారెస్ట్ మెనేజర్ డేవిడ్ అభిలాష్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఎస్టేట్ అధికారులు జె.సునీత, కె.సురేష్‌బాబు తదితరులున్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు దీపావళి లోగా కొంత చెల్లిస్తాం

**- సబ్ కాంట్రాక్టర్లు వసూలు చేసింది రూ.॥ కోట్లు**

**- 5 కోట్లు ఖర్చయింది... మాకు ఎంత ఇస్తే అంత పంచుతాం**

**- ఇంకా స్పష్టత రావాల్సి ఉంది - అఖిల పక్ష కమిటీ నాయకుల వెల్లడి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితులకు ఈనెల 25వ తేదీన దీపావళి పండుగ లోగా కొంత మేరకు ఆర్థికంగా డబ్బులు ఇస్తామని అఖిల పక్ష కమిటీ నాయకులు తెలిపారు. ఈ మేరకు అఖిల పక్ష కమిటీ నాయకులు గుమ్మడి కుమారస్వామి (కాంగ్రెస్), వై.యాకయ్య (సిపిఎం), కోడిపుంజుల రాజయ్య (సిపిఐఎంఎల్ న్యూడెమో క్రసీ)లు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ఆర్ఎఫ్‌సిఎల్ సబ్ కాంట్రాక్టర్లతో అఖిల పక్ష కమిటీ సభ్యులు సమావేశం జరిపి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి బాధితుల బాధలు తీర్చడానికి వారు ఉద్యోగం కోసం ఇచ్చిన లంచం నుంచి కొంత మేరకు ఇవ్వడానికి అంగీకరించినట్లు వారు తెలిపారు. అయితే ఈ విషయాన్ని మరో నాయకులు యాకయ్య మాట్లాడుతూ ఈ ఉద్యోగాల విషయంలో దాదాపుగా 16 నుంచి 17 కోట్ల రూపాయలు చేతులు మారినట్లు ఆయన ప్రస్తావించారు. మరో నాయకుడు మాట్లాడుతూ ఖర్చు 7 కోట్ల రూపాయలు జరిగిందని తెలిపారు. ఇలాగే ఖర్చులు వసూలు అయిన మొత్తం డబ్బులపై ఒక క్లారిటీ అంటే స్పష్టత లేదని అఖిల పక్షం కమిటీ నాయకులు అన్నారు. అలాగే బాధితులకు డబ్బులు ఇవ్వడం కూడా ఎంత మందికి ఎంతెంత ఇవ్వాలన్నది కూడా ఇంకా తేల్చలేదు. అసలు ఇచ్చిన డబ్బు ఆధారంగా పర్సెంటేజీ ఇవ్వడమా, లేక ఆ వ్యక్తి ఆర్థిక పరిస్థితి పరిగణలోకి తీసుకుంటారా అనే విషయాన్ని ఇంకా తేల్చాల్సి ఉంటుంది. ఇందులో అఖిల పక్షం నాయకులు సబ్ కాంట్రాక్టర్లు అయిన మోహన్ గౌడ్ 145 మంది నుంచి, గుండు రాజు 98 మంది నుంచి మాత్రమే డబ్బులు వసూలు చేసినట్లు ప్రకటించారు. మరొక అధికారక విషయం ఏమిటంటే పాత కార్మికులు అంటే 1996లో ఎఫ్‌సిఐ మూతబడే నాటికి పని చేస్తున్న 120 మంది హమాలీ కార్మికులు వీరినైతే బేషరతుగా పనిలోకి తీసుకోవాలి కానీ, వీరి నుంచి కూడా లక్షల రూపాయలు వసూలు చేశారు. ఈ వసూలు చేసిన కేసులో ఒక నాయకుడిపై కేసు నమోదు కావడం, ఆయన ఇటీవల కోర్టుకు రిమాండ్ కావడం కూడా జరిగింది. ఈ సొసైటీ నుంచి వసూలు చేసిన డబ్బులు 2కోట్ల 43లక్షల 50వేల రూపాయలు సదరు కాంట్రాక్టర్లు గుండు రాజు, మోహన్ గౌడ్‌లకు ఇద్దరు సొసైటీ నాయకుడు ఉపేందర్, విలేఖరి వంశీ సమక్షంలో ఇచ్చినట్లు ఎమ్మెల్యేకు ఇచ్చిన లేఖలో సొసైటీ ప్రకటించింది. ఆర్ఎఫ్‌సిఎల్‌లో పనులు గతంలో నిర్వహించిన ఫైవ్ స్టార్ కంపెనీకి నుంచి సబ్ కాంట్రాక్టు పొందేందుకు 3.90కోట్ల రూపాయలు ఇచ్చినట్లు కమిటీ నాయకులు తెలిపారు. ఇది ఇలా ఉండగా మరో 84 మంది మధ్యవర్తులు ఉన్నట్లు గుర్తించినట్లు అఖిల పక్షం నాయకులు విలేకరులకు తెలిపారు. అలాగే గుండు రాజు 98 మంది, మోహన్ గౌడ్ 145 అంటే డబ్బులు ఇచ్చినవి మొత్తం 243 మందితోపాటు పాత సొసైటీ సభ్యులు 120 మంది అంటే మొత్తం 363 మంది మాత్రే అధికారికంగా డబ్బులు ఇచ్చినట్లు లెక్కకు వస్తున్నారు. ఇక మిగిలిన 84 మంది పైరవీకారులు ఎంత మంది నుంచి ఎన్ని లక్షల రూపాయలు వసూలు చేశారనే లెక్క కూడా తేలాల్సి ఉంది. మరో కొస మెరుపు ఏమిటంటే ఇదే అంశాన్ని 30, 40 కోట్ల రూపాయలు ఉద్యోగాల పేరుతో వసూలు చేసినట్లు ఆరోపించిన నాయకులు ఇప్పుడు మరి ఆ సంఖ్యలో కనీసం సగం కూడా దాటక పోవడం ఇక్కడ చర్చనీయాంశంగా తయారైంది. అఖిల పక్షం కమిటీ నాయకులు ఈ విషయంపై ఒక స్పష్టతను ఇవ్వాలని ఇక్కడి ప్రజలు ఇతర నాయకులు భావిస్తున్నారు.




## వార్త కథనంకు స్పందన..

# లక్ష కొట్టు కొలువు పట్టు

**- అధికారుల విచారణ**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** లక్ష కొట్టు కొలువు పట్టు, జగిత్యాల మున్సిపాలిటిలో అవినీతి రాజ్యం అనే కథనం శుక్రవారం ప్రచురణ కాగా స్పందించిన మున్సిపల్ అధికారులు, అదనపు కలెక్టర్ అధికారులతో మాట్లాడి శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. శనివారం ఉదయం మున్సిపల్ కార్మికులు ఎంతమంది ఉన్నారు, ఎవరేవరు ఎక్కడ పనిచేస్తున్నారు. బయోమెట్రిక్ వేస్తున్నార తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలు అందజేయాలని అధికారులను అదేశించారు.

# ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ అవార్డుల కోసం ఈ నెల 31వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బాల బాలికలకు అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. 5 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న వారు అర్హులని, సామాజిక సేవ, పాండిత్యం, కవితలు, కథలు, క్రీడలు, కళలు, సాంస్కృతికకళలు వంటి వాటిలో ప్రావీణ్యం ఉన్న వారు వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

# జిడికె 7ఎల్ఇపి పర్యావరణ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** జిడికె 7 ఎల్ఇపి మైన్ పర్యావరణ అనుమతుల ప్రజాభిప్రాయ సేకరణపై ఏరియా ముఖ్య అధికారులతో జిఎం ఎ.మనోహర్ శనివారం సమీక్ష నిర్వహించారు. నవంబర్ 3వ తేదీన జిడికె 7 ఎల్ఇపి గని ఆవరణలో నిర్వహించనున్న పర్యావరణ అనుమతులపై, ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చే అతిథులకు, ప్రజాప్రతినిధులకు, యూనియన్ నాయకులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటానికి విభాగాల వారీగా అధికారులు చేయాల్సిన పనులు తదితర విషయాలపై చర్చించారు. సమావేశంలో పీవో మోహన్ రెడ్డి, వికెపి పీవో శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్యావరణాధికారి రాజారెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, రెస్క్యూ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎంవిటిసి మెనేజర్ శ్రీ రంగారెడ్డి, జిడికె 7 ఎల్ఇపి మెనేజర్ నీలేష్ మహేంద్ర, ఫారెస్ట్ మెనేజర్ డేవిడ్ అభిలాష్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఎస్టేట్ అధికారులు జె.సునీత, కె.సురేష్‌బాబు తదితరులున్నారు.




# గ్రూప్-I పరీక్ష రాసే అభ్యర్థులు ముందుగా బయల్దేరండి ఎస్పీ సింధుశర్మ

**కొడిమ్యాల ప్రభాత వార్త:** కరీంనగర్ నుండి జగిత్యాల, జగిత్యాల నుండి కరీంనగర్ వెళ్లే గ్రూప్-1 అభ్యర్థులు రైల్వే ట్రాక్ మరమ్మతుల దృష్ట్యా తమ ప్రయాణ సమయాన్ని గంట ముందుగానే ప్రారంభించాలి. జగిత్యాల - కరీంనగర్ జాతీయ రహదారిపై గంగాధరలో గల రైల్వే గేటు వద్ద ట్రాక్ మరమ్మతులు జరుగుతున్న దృష్ట్యా కరీంనగర్ నుండి జగిత్యాలకు వచ్చే గ్రూప్-1 రాసే అభ్యర్థులు గంగాధర నుండి బూర్గుపల్లి, తాటిపల్లి, మల్యాల, మల్యాల ఎక్స్‌రోడ్ వరకు సంగిల్ రోడ్ ఉన్న దృష్ట్యా ప్రయాణ సమయం 1 గంట ఎక్కువ కావడం జరుగుతుంది. కావున పరీక్ష రాసే అభ్యర్థులు మీ ప్రయాణాన్ని గంట ముందుగానే ప్లాన్ చేసుకొని పరీక్షా కేంద్రాలకు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పి శ్రీమతి సింధు శర్మ సూచించారు.

## ఆడిషనల్ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన వడ్లూరి గంగరాజు



**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరిగంగారాజు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు 6వ వార్డులోనిఅంగన్‌వాడి కేంద్రం, సబ్‌సెంటర్ మరమ్మత్తులకు మూడు లక్షల రూపాయలను కేటాయించారు. 6వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య లేకపోవడంతో ఆ గదులల్లో అంగన్‌వాడి కేంద్రాన్ని హెల్త్ సబ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్ అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించినప్పుడు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు మరమ్మత్తులకు కనీస మౌళిక వసతులకు నిధులు కేటాయించాలని కోరడంతో వెంటనే స్పందించి మూడు లక్షల నిధులను మంజూరు చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. 6వ వార్డులో అభివృద్ధి పనులు చెపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకుంటానని అన్నారు.

# నిలిచిన అద్దె ఆర్టీసీ బస్సుల సేవలు

**- అకారణంగా విధుల నుంచి తొలగిస్తున్నారని డ్రైవర్ల ఆందోళన**

**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:** ఆర్టీసీ అధికారులు బస్సుల యాజమాన్యంతో కలిసి తమను అకారణంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ శనివారం ఉదయం ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్లు కరీంనగర్ బస్టాండులో ఆందోళనకు దిగారు. దీంతో కరీంనగర్ వన్ డీఫోకు చెందిన దాదాపు 96అద్దె బస్సుల సేవలు నిలిచిపోయాయి. దీంతో బస్సులు లేకపోవడంతో పలు ప్రాంతాలకు వెళ్ళాల్సిన ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తమను అకారణంగా విధుల నుండి తొలగిస్తూ, కార్యాలయం చుట్టు తిరిగిన అధికారులు పట్టించుకోవడం లేదని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని 11డీఫోల నుండి నిరసన కార్యక్రమాలను చేపడతామని ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్ల సంఘం స్పష్టం చేసింది.



## భగవతి పాఠశాలలో ఘనంగా కలాం జయంతి వేడుకలు




**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:** స్థానిక భగవతి పాఠశాలలో అబ్దుల్ కలాం యొక్క 91వ జయంతి వేడుకలను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు కలాం జయంతి సందర్భంగా ఉపన్యాస పోటీలను, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాలలో విజేతలుగా నిలిచారు. అనంతరం కలాం గారి గురించి, వారి జీవన విధానం గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయగా విద్యార్థులు కూడా కలాం గురించి చక్కగా మాట్లాడారు. కలాం గారి జీవితం ప్రతి భారతీయునికి ఒక మార్గదర్శకమని, వారిలోని నిజాయితీ, పట్టుదల, పిల్లలపట్ల ప్రేమ విద్యార్థులకు వారిచ్చే సందేశం సదా అనుస్మరణీయం. ఈ కార్యక్రమం పాఠశాల కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయుల నిర్వహించడం జరిగింది.

# అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్‌లో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** వ్యక్తులకు ఆహారం చాలా అవసరమని తద్వారా వారి కార్యకలాపాలు చాలా సులభంగా కొనసాగిస్తారని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా. వి. వనజా నరేందర్ రెడ్డి, విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ – టెక్నో పాఠశాలలో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలను నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా. వి. వనజా నరేందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా డా. వి. వనజా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరి జీవితంలో ఆహారం ఎంతో కీలకమైనదని, దాని ద్వారానే ఉత్సాహంగా జీవించవచ్చని, ఉపాధీ కొనసాగించవచ్చని తెలిపారు. పోటీ ప్రపంచంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా పలు ఆహారాల రకాలలో కూడా మార్పులు వస్తున్నాయని వాటినంటిని దృష్టిలో పెట్టుకుని అనుగుణంగా పలు ఆహారాల రకాలలో కూడా మార్పులు వస్తున్నాయని వాటినంటిని దృష్టిలో పెట్టుకుని చక్కగా అనుసరించాలని సూచించారు. వైద్యులు ఇస్తున్న సలహాలను సక్రమంగా పాటించి ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. విద్యార్థులకు పాఠశాల ప్రణాళికలో భాగంగా ఆరోగ్య సూచికలను తెలియజేయాలని కోరారు. విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... నేటికి ప్రపంచంలో చాలా మందికి సరైన ఆహారం దొరకడం లేదని, నిరక్ష్యరాస్యత, పేదరికంతో చాలా మందికి ఉపాధీ అవకాశాలు దొరకకపోవడంతో పౌష్టిక ఆహారం దొరకడం కలగా ఉండడం చాలా శోచనీయమని తెలిపారు. ఐక్యరాజ్య సమితి నేటి దినాన్ని ప్రపంచ ఆహార దినోత్సవంగా ప్రకటించారని, పేదరికంతో ఆహార భద్రత సమస్యలతో అల్లాడుతున్న వారికి ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకాల ద్వారా ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి ఆహారం లభిస్తుందని, ఆకలి చావులు




తగ్గుముఖం పడుతాయని అభిప్రాయపడ్డారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు వారి ఉత్సాహాన్ని వివిధ రకాల వంటకాల రూపంలో తెలియజేసి వాటి విశిష్టత గురించి తోటి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడమే కాకుండా చక్కటి ఆహార విధానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. విద్యార్థులు తయారు చేసిన ఆహార వృక్షం, డ్రై ఫ్రూట్స్ తయారు చేసిన గృహం, వివిధ రకాల పండ్లతో తయారు చేసిన కార్టెయిల్ జ్యూస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ప్రదర్శించినటువంటి రైతన్న వందనం నీకు, పౌష్టిక ఆహారాన్ని తీసుకుందాం... ఆరోగ్యంగా జీవిద్దాం నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సుమారు 300 మంది విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలతో ప్రదర్శనలో పాల్గొని వాటి విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచారం అడిగితే ఇవ్వం అనడం కూడా నేరమే

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సమాచారం అడిగితే లేదు,ఇవ్వం,అందుబాటులో లేదు అని ఏ అధికారి అయిన కూడా అనకూడదని ఎస్‌జెడబ్ల్యూహెచ్‌ఆర్‌సి తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ బెక్కం జనార్ధన్ శనివారం జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాచారం ఇవ్వకపోతే ఆ ప్రజా సమాచార అధికారి అయిన ఐసిసి సెక్షన్లు 166, 167, 217, 218, 219, 220, 420, 406, 407, 408 నేర



పరిధిలోకి వస్తారని తెలిపారు. అందువల్ల సమాచార హక్కు చట్టం కింద ధరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా, విజ్ఞప్తి చేస్తామన్నారు. లేనిపక్షంలో సమాచార నిబంధనలు ఉల్లంగించినందుకు చట్టాన్ని దుర్వినియోగం చేసినందుకు గాను పై సెక్షన్లు ప్రకారం కేంద్ర,రాష్ట్ర కమిషనర్లు కూడా సమాచారం ఇవ్వని వారిని జైలుకు పంపవచ్చని చట్టంలో ఉందన్నారు.అర్జిదారుడు సంబందిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయవచ్చని పోలీస్ స్టేషన్లో అదికారి కేసు రిజిస్టర్ చేసేందుకు అంగీకరించకుండా పిర్యాదును తిరస్కరిస్తే కోర్టులో ప్రైవేట్ కంప్లేంట్ ద్వారా క్రిమినల్ కేసు నమోదుకు ఉత్తర్వులు పొందవచ్చును అని అన్నారు.సమాచార హక్కు ప్రతి దరఖాస్తుదారుడు వినియోగదారుడే 30 రోజుల్లో సమాచారం ఇవ్వకుంటే వినియోగదారుల పోరంకు వెల్లవచ్చని సూచించారు.అధికారికి డైరెక్ట్‌గా గానీ రిజిస్ట్రర్ ద్వారా కానీ పంపి అడగవచ్చు.ధరఖాస్తు చేసుకోవడానికి మీ పరిధి కాదు అని ప్రశ్నించడానికి వీలు లేదన్నారు.సెక్షన్ 4(1)ఏ ప్రకారం ప్రతి శాఖ వారు రికార్డ్ నిర్వహణ సెక్షన్ 4(బి) ప్రకారం స్వచ్చందంగా వెల్లడించాల్సిన సమాచారం ఎవ్వరూ అడగక ముందే ఆ సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు.అనేక సెక్షన్ల ద్వారా సమాచారాన్ని కోరవచ్చన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకొని అవినీతి అధికారుల భరతం పట్టి మెరుగైన సమాజానికి తోర్పాటు ఇవ్వాలని ఆయన కోరారు.సమావేశంలో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఆర్‌టిఐ జిల్లా చైర్మన్ తోకలా శ్రీధర్,శంకర్,రవి,విజయ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల అక్రమణకు పాల్పడితే కేసులు : ఆర్డీఓ వినోద్‌కుమార్



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** అక్రమంగా ఎవరైనా పోడు భూములను చదును చేసి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఆర్డీఓ వినోద్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని రంగరావుపేట బీట్ పరిధిలోని ఆత్మనగర్, రామలచ్చక్కపేట గ్రామాల మధ్య సర్వే నెంబర్ 611/13లోని సుమారు 30 ఎకరాల భూమిని కొందరు అక్రమంగా చొరబడి చెట్లను తొలగించి సాగు చేస్తున్నారాని అటవీశాఖ అధికారి షౌకత్‌అలీ ఆర్డీఒకు సమాచారం అందించారు. శనివారం చదును చేసిన పోడు భూములను తహసీల్దార్ సత్యనారాయణ, అటవీశాఖ ఆధికారులతో కలిసి పరిశీలించారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు మాకు భూమి సాగు చేయడానికి ఇవ్వాలని ఆర్డీఒను కోరారు. అర్హులైన గిరిజనులు 2005 డిసెంబర్ 13కు ముందు నుండి పోడు భూములను ఇప్పటి వరకు సాగు చేస్తున్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించడం జరుగుతుందన్నారు. అక్రమంగా చెట్లను తొలగించి చదును చేసిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో పోడు భూములు అక్రమంగా చదును చేస్తే అధికారులకు సమాచారం అందించాలన్నారు. వీరి వెంట సర్పంచ్‌లు జరుపుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాలెపు రాజగంగారాం, ప్రజాప్రతినిథులు, గ్రామస్థులు, సిబ్బంది, తదితరులున్నారు.

# రాజన్నను దర్శించుకున్న కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌గౌడ్




**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌గౌడ్ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

# చిన్న వర్షాలకే చెరువును తలపిస్తున్న ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాల

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పాఠశాల ప్రాంగణం నీట మునిగి చెరువును తలపిస్తుందని విద్యార్థులు తమ బాధను వ్యక్తం చేశారు. వర్షాలకుపాఠశాల ఆవరణ నీట మునగడం వల్ల ఉదయం పాఠశాలకు వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అంతేకాకుండా కొంతమంది విద్యార్థులు నీటిలో పడిపోవడం, వారి పుస్తకాలు నీట తడవడం, వారి దుస్తులు పాడైపోవడం జరుగుతుందన్నారు. చిన్న చిన్న వర్షాలకే పాఠశాల ఆవరణ నీటి చెరువులా మారిపోతుందని దీని వలన ఏదైనా అనుకొని దుర్ఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు ప్రక్కనే ఉన్న మురుగు కాల్వలను గ్రామ పంచాయితీ అధికారులు మట్టితో నింపి వర్షపు నీరు పోకుండా చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు? కావున ఇకనైనా గ్రామ పంచాయితీ అధికారులు మేల్కొని మురుగు కాల్వలలోని మట్టిని తీసి వేయించి



నీరు వెళ్ళేలా చేయాలని, అలాగే పాఠశాల ఆవరణలో మొరము పోయించి వర్షపు నీరు నిలవకుండా చేయాలని పాఠశాల విద్యార్థులు కోరుతున్నారు.

# జాతీయ స్థాయిలో తెలంగాణ పేరు నిలబెట్టాలి : సీపి సతీష్



**రామగిరి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో తెలంగాణ పేరును నిలబెట్టాలని మంథని సీఐ గడిగొప్పుల సతీష్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం రాత్రి రామగిరి మండలంలోనిసెంటినరీ కాలనీలో గల రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో 6వఅంతర్ జిల్లా టెన్నికాయిట్ చాపియన్ షిప్ పోటీలను ప్రారంభంకు ముఖ్య అతిథిగా హాజరై మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణింస్తూ తెలంగాణ పేరును నిలబెట్టాలన్నారు. తాను చిన్నతనం నుంచి చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభను కనపర్చి స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగం సాధించానని అన్నారు. విద్యార్థులు స్నేహపూర్వకంగా ఎలాంటి అలజడులు లేకుండా క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభను కనపర్చి విజయవంతంగా ముగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్ఐ కటికే రవి ప్రసాద్, ఏపిఎ ఎస్‌ఓటూ జీయం భైద్య, స్థానిక సర్పంచ్ అల్లం పద్మ, పల్లె ప్రతిమ, తెరాసా అధ్యక్షులు శేకెంష్ రవిందర్, ఆర్జీ3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, టెన్నికాయిట్ నిర్వాహకులు అడిల యాదయ్య, కేతర్వీ శ్యాం సుందర్, రమేష్, తదిరులున్నారు.

# నేడు వరల్డ్ స్టూడెంట్స్ డే మరియు ఏపీజే అబ్దుల్ కలాం మహానుభావుడి జయంతి

**- ఉత్సవాలను ఘనంగా గాయత్రి విద్యానికేతన్‌లో నిర్వహించారు**

**ఎలిగేడు,ప్రభాతవార్త :** దా మిసైల్స్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న అవార్డు గ్రహీత దేశం గర్వించదగిన గొప్ప వ్యక్తుల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఒకరు. శాస్త్రవేత్తగా,భారతదేశ 11వ రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శం. ఏపీజే అబ్దుల్ కలాం మహానుభావుడి జయంతి వేడుకలను గాయత్రి విద్యానికేతన్‌లో వివిధ తరగతుల్లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులతో వారి అంబిషన్ వారి మాటల్లోనే తెలియజేశారు. జిల్లా కలెక్టర్‌గా షణ్ముఖ ప్రియా 9వ తరగతి,విద్యార్థిని, సంస్థ నిర్వాహకురాలుగా అల్లంకి మహాలక్ష్మి 7వ తరగతి విద్యార్థిని జడ్జిగా,సుహాస్ 5వ తరగతి విద్యార్థి..జిల్లా కలెక్టర్ గా రిత్విక్ పదవతరగతి విద్యార్థి..ఇంకా చాలా విద్యార్థులు తమ అంబిషన్ ఐఎఎస్,ఐపిఎస్, సైంటిస్ట్, టీచర్స్, డాక్టర్స్, ఆర్మీ పొలిటికల్ లీడర్స్,వివిధ రంగాలలో శ్రీకారం చుట్టడానికి పిల్లలు వారి మాటల్లోనే తెలియజేశారు.ఆ మహానుభావుడి జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకునే విధంగా గాయత్రి విద్యానంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ చైర్మన్, అల్లంకి రజినీ దేవి మేనేజింగ్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, వివిధ తరగతుల టీచర్స్ ఈ బృహత్తర కార్యక్రమాలను రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ తరగతుల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# సుందరీకరణ పేరిట ప్రజాధనం దుర్వినియోగం

### - బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ చెరువు ట్యాంక్ బండ్ సుందరీకరణ పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు, 20వ వార్డు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు అన్నారు. శనివారం వేములవాడ పురపాలక సంఘం నుండి 18 లక్షల రూపాయలు వెచ్చించి చెరువు బండ్‌కు సుందరీకరణ కొరకు వేసిన పెయింటింగ్‌ను జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా నిర్మాణం పూర్తికాని చెరువు బండ్‌కు పెయింటింగ్ చిత్రాలు వేయించడంతో నాణ్యత లోపంతో కొట్టుకుపోవడం జరుగుతుందన్నారు. ఒకపక్క వర్షాలు మరోపక్క పెయింటింగ్ వేయడం చెరువులో ఉన్నటువంటి బురద పెయింటింగ్ వేసిన రెండు రోజులకే చిత్రాలపై పేరుకుపోవడం చిత్రాలు చెరిగిపోవడం జరుగుతుందన్నారు. మరోపక్క దేవతా మూర్తుల చిత్రాలను అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో వేయడం వల్ల అక్కడ జరుగుతున్నటువంటి సంఘటనలు హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఇలా ప్రజాధనాన్ని వృధా చేయడం కేవలం బినామీ కాంట్రాక్టర్ల జేబులు నింపుకోవడమే అన్నట్లు ఉందని, కోట్ల రూపాయలతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పే నాయకులు ఆ డబ్బులను ఏ విధంగా వెచ్చించాలో ఏవిధంగా ఖర్చు చేయాలో అవగాహన లోపంతో పనిచేయడం చాలా బాధాకరమన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ఇట్టి పేయింటింగ్ వేయడాన్ని ఆపి డబ్బును ప్రజల ఉపయోగాల కొరకు వాడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి శ్రీనివాస్, రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, రామతీర్థపు హరీష్, గడ్డమీది శ్రీనివాస్,పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి డిటిఎఫ్ ఆత్మీయ సన్మానం

**వేములవాడ, ప్రభాతవార్త :**

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన అంబటి శంకర్‌కు వేములవాడ డిటిఎఫ్ జోన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం మాట్లాడుతూ అంబటి శంకర్ రుద్రంగి పాఠశాల ఎఫ్ఎసి ప్రధానో పాధ్యాయులుగా గ్రామస్తుల సహకారంతో అంకితభావంతో పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు ఎంతో కృషిచేశారన్నారు. డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌గా ఉంటూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోవడం చాలా సంతోషమన్నారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దొంతుల శ్రీహరి మాట్లాడుతూ ప్రతిఒక్క ఉపాధ్యాయుడు పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించే విధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు వంగ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి, అవురం సుధాకర్‌రెడ్డి, స్టేట్ కౌన్సిలర్లు మంగళగిరి చక్రపాణి, సిహెచ్.అరుంధతి, పారువెళ్ళ పురుషోత్తం, వేములవాడ డిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిజానపు పర్శరాములు, మెడిచెల్మల దశరథం, చందుర్తి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ములుకుంట్ల శ్రీనివాస్, గుండబోయిన శ్రీనివాస్, చందుర్తి, వేములవాడ డిటిఎఫ్ బాధ్యులు గుడిమల్ల సురేష్, గడప రఘుపతిరావు, మెట్ట మహేష్, సెయిల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## శానిటేషన్ సిబ్బందికి సబ్బులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ మున్సిపాలిటీలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందికి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు సబ్బులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉందంటే శానిటేషన్ సిబ్బంది కృషివల్లనే అన్నారు. పనిలో అనారోగ్యానికి గురికావద్దని తప్పకుండా చెత్త మరియు వ్యర్థాలను పారవేసిన తర్వాత కలుషితమైన వివిధ ఉపరితలాలను తాకినప్పుడు చెత్తను సేకరించినప్పుడు ఖచ్చితంగా చేతులు కాళ్ళు, పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది ప్రత్యేక కృషివల్లనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛత అవార్డు వచ్చిందన్నారు. సిబ్బంది సేవలు మరువలేనివని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ కిరణ్, సిస్టం మేనేజర్ వంశీ, మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక లారీలను పట్టుకున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీస్ అధికారులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న లారీలను శుక్రవారం రాత్రి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జమ్మికుంట పోలీస్ అధికారులు పట్టుకున్నారు. జమ్మికుంట పోలీస్ అధికారులు, కరీంనగర్ జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా శుక్రవారం రాత్రి 11 నుండి శనివారం ఉదయం 04 వరకు జమ్మికుంట పట్టణం నుండి తనుగుల వరకు చేసిన వాహన తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో ఇసుక తరలిస్తున్న 11 లారీలను సీజ్ చేసినట్లు జమ్మికుంట సిఐ కె. రామచందర్ రావు తెలిపారు.



## ఆదర్శపాఠశాలలో వంటగది నిర్మించాలి

**జఫర్‌గడ్, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ జఫర్‌గడ్ ఆదర్శ పాఠశాలలో వంటగదిని వెంటనే నిర్మించాలని డిమాండ్‌చేశారు. శనివారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం చేసే ముందు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలన్నారు. పాఠశాలలో వంటగదిలేక ఆరుబయట వంట చేయడం జరుగుతుందని, వెంటనే వంటగది నిర్మించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకవస్తే సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షయ్ కుమార్, మసూర్, ఆదర్ష్, పాల్గొన్నారు.



## మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా పెండ్యాల శంకర్

**వేములవాడ రూరల్, ప్రభాతవార్త :**

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా పెండ్యాల శంకర్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పెండ్యాల శంకర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు అరుణ జ్యోతి, రియాజ్ సమక్షంలో అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కార్యదర్శి డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెండ్యాల తిరుపతి, పిట్టల వెంకటేష్, మోహన్, మహేందర్, రాజు, తిరుపతి, శ్రీనివాస్, దేవయ్య, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన బాడీ సభ్యులను గ్రామ సర్పంచ్ పెండ్యాల తిరుపతి ఘనంగా సన్మానించారు



## కార్మికుల సమస్యల పోస్టర్ ఆవిష్కరణ

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలోని లేబర్ అడ్డా దగ్గర భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమల్లో ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. దానికి నిరసనగా ఈ నెల 18న రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గుర్రం అశోక్, స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పేరెంట్స్ మీటింగ్‌లో ప్రజాప్రతినిధులను నిలదీత

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండలం మానాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఐదు నెలల నుండి ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయుడు లేడని పదవ తరగతి విద్యార్థుల చదువులు కుంటుపడుతున్నాయని తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌లో ప్రజాప్రతినిధులను నిలదీశారు. శనివారం మానాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, సర్పంచ్ అల్లూరి మానస తిరుపతి, ఎస్ఎంసి చైర్మన్ బుర్ర తిరుపతిగౌడ్, విడిసి చైర్మన్ గోపిడి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

**-- ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న చిన్ననాటి మిత్రునికి బియ్యం అందజేత**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తన చిన్ననాటి మిత్రుడు పోతిరెడ్డి మల్లయ్య కుటుంబానికి దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) దయార్ద్ర హృదయంతో బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్నారు. గత సంవత్సరం క్రితం జమ్మికుంట పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి తీవ్రంగా గాయాలు పాలై కుదటపడి ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న పోతిరెడ్డి మల్లయ్య, అతని కొడుకు పోతిరెడ్డి సందీప్ గత ఆరు నెలల క్రితం ఇల్లందకుంట మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. ఆర్థిక, శారీరక ఇబ్బందులతో బాధపడుతున్న జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన పోతిరెడ్డి మల్లయ్యను చూసి చలించి పోయిన చిన్ననాటి మిత్రుడైన జమ్మికుంట పట్టణానికి చెందిన మానవ త్వానికి మారుపేరైన దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ శనివారం 50 కిలోల బియ్యాన్ని జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ పక్కన గల తన షాపులో అందజేసి మానవత్వం ఇంకా బ్రతికే ఉందని నిరూపించారు.



## సిఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు సిఎం సహాయనిధి కొరకు ఎమ్మెల్యే రవిశంకర్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన చెక్కులను శనివారం చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా రూ. 12 లక్షల 75వేల 500 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేద ప్రజలు అత్యవసర సమయంలో ఖరీదైన వైద్యం కొరకు ఇబ్బందులు పడకుండా వారికి ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, జడ్పిటిసి కొండ పలకల రామ్ మోహన్ రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మార్కెట్ కమిటి డైరెక్టర్ జోగినిపల్లి లక్ష్మి శ్రీనివాస్, నాయకులు ఫోటో షాప్ రావు, నారాయణ పాల్గొన్నారు.



## అభివృద్ధిలో ఏఈ జనార్ధన్ సేవలు మరువలేనివి

**-- జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి**

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

అభివృద్ధి కోసం ఏఈగా సేవలందించిన జనార్ధన్ సేవలు మండల ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని శంకరపట్నం జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పదోన్నతి పై వెళ్తున్న శంకరపట్నం ఏఈ జనార్ధన్‌కు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... శంకరపట్నం మండల పంచాయతీ రాజ్ ఏఈగా విధులు నిర్వహించిన జనార్ధన్ డిఈగా పదోన్నతి పొంది పెద్దపల్లి జిల్లాకు బదిలీ కావడంతో ఆయన సేవలను సన్మానించి బదిలీపై వెళ్తున్న జనార్ధన్‌కు వీడ్కోలు పలికినట్లు చెప్పారు. ఆయన చేసిన అభివృద్ధి పనులు మండలంలో చిరకాలం నిలిచిపోతున్నాయని జనార్ధన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పులికోట రమేష్, తహశీల్దార్ గూడూరి శ్రీనివాస రావు, ఇంచార్జీ ఎంపిడివో ఖాజా బషీరోద్దిన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పల్లె సంజీవ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్, కొత్తగట్టు మచ్చ గిరింద్ర స్వామి, మాజీ చైర్మన్ తూముల శ్యామ్ రావు, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా టిఆర్ఎస్వీ నాయకులు గజ్జల క్రాంతి కుమార్ పుట్టిన రోజు వేడుకలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలో తెలంగాణ విద్యార్థి విభాగం టిఆర్ఎస్వీ హుజురాబాద్ నియోజకవర్గ కోశాధికారి గజ్జల క్రాంతి కుమార్ పుట్టిన రోజును జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం హజరై క్రాంతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర గొప్పదని వారు గుర్తు చేశారు. క్రాంతి విద్యార్థి విభాగంలో చురుకైన పాత్ర పోషించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మైస మహేందర్, టిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు పోడేటి అనిల్, నాయకులు శ్రీకాంత్, కుమార్, శివకృష్ణ, శ్రీనివాస్, కౌశిక్, ఇతర విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదం జరుగక ముందే స్పందించండి కమీషనర్ సారు....!!

**బాధ్యత గల పౌరుడు పూదరి శివ కుమార్ గౌడ్**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరుగక ముందే మున్సిపల్ కమీషనర్ సారు మీరు స్పందించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ సర్వీస్ వైర్‌ను సరిచేసి ప్రమాదం నుండి ప్రజలను కాపాడాలని బాధ్యత గల పౌరుడు సామాజిక కార్యకర్త పూదరి శివ కుమార్ గౌడ్ కమీషనర్ సమ్మయ్యను కోరారు. స్థానిక జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ప్రమాదకరంగా మారిన సర్వీస్ వైర్ శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీరు మొత్తం గుంత లాగ మారి వైర్ జారీ ప్రమాదకరంగా మారింది. ప్రజలు అటు నుంచి వెళ్తే కరెంటు షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రాణనష్టం జరగకముందే వెంటనే స్పందించండి అయ్యా అని వేడుకున్నారు.



## తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రమాద భీమాను సద్వినియోగం చేసుకోవాలి

*మల్యాల, ప్రభాత వార్త:*

తపాల శాఖలో నూతనంగా రూ. 399 కే రూ. 10 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించినట్లు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తపాల శాఖ జగిత్యాల అసిస్టెంట్ సూపరిండెంట్ కిరణ్ రెడ్డి కోరారు. శనివారం మల్యాల మండలం ముత్యంపేట తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ.... తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం కలిగించే తపాలా ప్రమాద భీమాను గ్రామ స్థాయిలో నమోదు చేసుకుంటూ ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. 18 నుండి 65 సంవత్సరాల వయసు గల వారికి మాత్రమే వర్తించే ఈ పథకంపై ప్రచారం చేపట్టి, భీమాలు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

*మల్యాల, ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శనివారం భక్తులు రద్దీతో నెలకొంది. వివిధ ప్రాంతాల



నుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు కొండపైకి వచ్చి శ్రీ స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని క్యూలైన్లు అన్ని నిండిపోయాయి. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ పరిసరాలతో పాటు వై జంక్షన్ వద్ద వాహనాల రద్దీ ఏర్పడగా ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా క్రమబద్దీకరించారు. ఆలయ సూపరిండెంట్ సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు క్యూలైన్ల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఎల్ఓసి అందజేసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన



మల్లాడి అనిల్ రెడ్డికి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స కొరకు మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో సిఎం సహాయనిధీ నుండి మంజూరు చేయించిన రూ. 66వేల చెక్కును టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం పోచయ్య ఇటీవల మరణించగా సమాచారం అందుకున్న ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి శనివారం మల్లారెడ్డి పల్లిలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ బిక్షపతి, నేతలు సంది సమ్మిరెడ్డి, దూలం సమ్మయ్యలు ఉన్నారు.



# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ

జైనథ్, ప్రభాతవార్త

మండలంలోని కాన్పమేడిగూడ రోడ్ జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా ఆదిలాబాద్ జిల్లా విద్యాశాధికారి టీ.ప్రణీత తనిఖీ చేశారు. విద్యార్థులను విషయాల వారీగా చదివించారు. పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి బాగా చదవాలన్నారు. ఇంటి దగ్గర రాత్రి ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు చదువాలని సూచించారు. శనివారం రోజు జరిగిన పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పాల్గొని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాల పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అందరూ విద్యార్థులు హాజరయ్యేట్లు చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రతను చూసి అభినందించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కంటే నర్సయ్య, డీఈఓసీఈ రాజేశ్వర్, పాఠశాల యాజమాన్య చైర్మన్లు పోలవేణి ఆడేల్లు, మహేందర్, వీడీసీ చైర్మన్ క్యాతం రాంరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సత్యవాన్ చిక్టే, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనిగెల నారాయణ, ఉపాధ్యాయురాళ్ల మంజుష, ఉపాధ్యాయులు బేతం సంతోష్‌కుమార్, నాందేవ్, దేవిదాస్, కృష్ణమూర్తి, ఆడె పవన్, భావాని ఆనంద్, ప్రకాష్, పెంటపర్తి ఊశన్న, కన్నాల భూమయ్య, గ్రామస్తులు లక్ష్మీబాయి పాల్గొన్నారు.





## మునుగోడు ప్రచారంలో బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ, ప్రభాతవార్త

మునుగోడు నియోజక వర్గ ఉప ఎన్నికల టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మద్దతుగా అంతంపేట్ ఎంపీటీసీ పరిధిలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యతో కలిసి ఇంటింటి ప్రచారం, కార్యకర్తల సమన్వయ సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈప్రచారం పర్వంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు, నేరడిగొండ మండల కన్వీనర్ శివారెడ్డి, నల్ల ఆడేల్లు, బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావాలంటీర్ ఏర్పాటు చేసిన బలరాం జాదవ్

### - చీకటి జీవితాల్లో అక్షరకాంతి నింపిన సమాజ సేవకుడు

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని నారాయణపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను గ్రామస్తుల కోరికపై తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ సందర్శించారు. ఈపాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడు పని చేస్తున్నాడు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఒక ఉపాధ్యాయుడు బోధించడం పిల్లలకు ఎంత వరకు న్యాయం జరుగుతుందన్న ప్రశ్నలు గ్రామస్తులు అడగడంతో బలరాం చలించి తన సొంత ఖర్చులతో విద్యావాలంటీర్‌ను ఏర్పాటు చేసి గొప్ప మానవతావాదని నిరూపించుకున్నారు. అంతే కాకుండా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు కూడా పంపిణీ చేశారు. విద్యార్థులను, పాఠశాలను పట్టించుకోని ప్రజా ప్రతినిధులు ఎక్కడ, అందరూ నా వారేననే బలరాం ఎక్కడ అని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అన్నారు. 3 నెలల క్రితం కుమారి పాఠశాలలో కూడా తన సొంత ఖర్చులతో విద్యావాలంటీర్‌ను ఏర్పాటు చేయడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్యామ్‌రావ్, సర్పంచ్ రాజు, వీడీసీ అధ్యక్షులు నవీన్, స్కూల్ చైర్మన్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

నేరడిగొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సాయి చైతన్య డిగ్రీ కళాశాలలో 11వ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయి చైతన్య కాలేజ్ ప్రిన్సిపాల్ సామ రాజ్ కిరణ్‌రెడ్డి, ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన చేసిన సేవలను కార్యక్రమాలను విద్యార్థుల పట్ల చూపించిన అభిమానాన్ని ఇంకా ఎన్నో విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

## మాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండా పండుగ

కెరమెరి,ప్రభాతవార్త

మాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండా పండుగను శనివారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. కెరమెరి బస్టాండ్ ప్రాంతంలో మహాత్మాగాంధీ, జ్యోతిబాపులే విగ్రహాల ముందు పూలే తంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాలీ సంఘం మండల అద్యక్షడు కావుడె తులసిరాం జెండాను ఆవిష్కరించి పూలే దంపతులు చేసిన సమాజ చేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల వారికి చైతన్య కల్పించి అభివృద్ధి చెంచేందుకు ఎనలేని కృషిచేశారని వారు సూచించారు. వారి అడుగుజాడాల్లో ప్రతీ ఒక్కరు నడావల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కొట్రంగె వాగు, నాయకులు ఆదె శ్యామ్‌రావు, షెండె సకారాం, సుధాకర్,దేవేందర్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## వరకట్న వేధింపుల కేసులో నలుగురికి జైలు శిక్ష,జరిమానా

ఆదిలాబాద్, ప్రభాతవార్త

వరకట్న వేధింపుల కేసులో నలుగురికి జైలు శిక్ష,జరిమానా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి పీసీఆర్ కోరుటు జడ్జి యశ్వంత్ సింగ్ చౌహన్ విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి. 2015వ సంవతరం ఆదిలాబాద్‌లోని ఆర్టీసీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ఫరానా బేగం (30) ఇచ్చోడకు చెందిన షేక్ మొయినుద్దీన్ (36) అనే వ్యక్తితో పెళ్లి చేసుకొని సంసారం చేస్తుండగా, ఆమెను తన భర్త షేక్ మొయినుద్దీన్, అతని చెల్లి ఆసిమా, అన్న షేక్ జమాలుద్దీన్, వదిన షేక్ గౌసియా అనే వారు ఆమెకు పిల్లలు కాలేదని మానసికంగా, శారీరకంగా వేధిస్తూ అదనపు వరకట్నం తీసుకురావాలని వేధించి ఇంట్లో నుంచి వెళ్లగొట్టగా ఆమె దరఖాస్తు మేరకు ఎస్సై డి పద్మ మహిళా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు నివేదికను కోర్టులో సమర్పించారు. ఈ కేసులో సీడీఓ కాజా అబ్దుల్ మొబిన్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా అసిస్టెంట్ పీపీఎం నవీన్ నేరం రుజువు చేయగా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి పీసీఆర్ కోర్టు జడ్జి యశ్వంత్‌సింగ్ చౌహన్ తీర్పు వెలువరిస్తూ నిందితులు నలుగురికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష, రూపాయలు ఐదువేల జరిమానా ఒక్కొక్కరికి ఇవ్వాల్సిందిగా ఆదేశించారని కోర్టు లైసెన్ అధికారి ఎం. గంగా సింగ్ తెలిపారు.

## కలాం సేవలు మరువలేనిది

ఆదిలాబాద్, ప్రభాతవార్త



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కాలం 91వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జయంతిని పురస్కరించుకొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా బ్లూ బీమ్ యూత్ అధ్యక్షుడు గొంటి ముక్కుల ప్రేమేందర్ మాట్లాడుతూ భారతదేశపు మిస్సైల్ మ్యాగ్‌గా పేరొందిన కలాం అంచెలంచెలుగా మహా మేధావిగా ఎదిగారు. అలాగే భారత 11వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త, సామాజిక సేవకుడిగా దేశానికి సేవ అందించారని ఆయన సాధనను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శేఖర్, ఆశన్న, అజయ్, సురేష్, శివ, మని, మురళీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాథోడ్ సూర్య ప్రకాష్ పుట్టిన రోజు వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త

బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు తమ్ముడు రాథోడ్ సూర్య ప్రకాష్ పుట్టిన రోజు వేడుకల్లో శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా నిర్వహించారు. తలమడుగు మండల టీఆర్ఎస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తలమడుగు మండల కన్వీనర్ తోట వెంకటేష్, జిల్లా టిఆర్ఎస్వీ నాయకులు అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు మగ్గిడి ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగాధర్, ఎంపీటీసీ చంటి, బోథ్, పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుస సంతోష్, సీనియర్ నాయకులు ఆశన్న యాదవ్, శెర్ల పొచ్చన్న, తోట చందు, సూరేష్, బోథ్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ మండల కేంద్రంలోని రబింద్రా ఉన్నత పాఠశాల, అక్షర పాఠశాల, శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహిత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం భారత అణురంగంలో అత్యున్నత స్థాయికి చేరి అనేక సేవలు అందించిన చరిత్రలో నిలిచిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. రాష్ట్రపతిగా అందించిన ఆయన సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమన్నారు. దేశ సేవకై తన జీవితాన్ని త్యాగం చేసిన కలాం అందరికి ఆదర్శ ప్రాయుడని అన్నారు. విద్యార్థులు కలాంను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అసం వార్ సాయినాథ్, కరెస్పాడెంట్ జారికోటి సుభాష్, శిశు మందిర్ ప్రిన్సిపల్ సారధి రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### - కలెక్టర్ రాహుల్‌రాజ్

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సేవ్‌ద చిల్డ్రన్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ద్వారా అంత్యవసర సేవల కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి అందించిన రూ. 22 లక్షల రూపాయల విలువల గల అంబులెన్స్‌ను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆర్గనైజేషన్ అసిస్టెంట్ మేనేజర్ సుధీన్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్‌తోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సేవలు అందించడం కొరకు సేవ్‌ద చిల్డ్రన్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ అంబులెన్స్ వాహనాన్ని అందించడం అభినందనీయమని, ప్రజలు అత్యవసర సేవుల కొరకు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభాకర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా కుమ్రం భీం 82వ వర్ధంతి

కెరమెరి,ప్రభాతవార్త



ఆదివాసి అమరవీరుడు కుమ్రం భీం 82వ వర్ధంతిని శనివారం మండల కేంద్రంలోని నెహ్రూనగర్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసిల సంప్రదాయాలతో మండల కేంద్రం నుండి ర్యాలీగా ఆదివాసి భవన్‌కు తరలి వచ్చారు. భీం వర్ధంతి నిర్వహన కమిటి చైర్మన్ పెందూర్ జలపతిరావు, కన్వీనర్ కుర్సెంగ దుందెరావు ఆధ్వర్యంలో తహసీల్దార్ సాయన్న,ఎస్ఐ వెంకటేష్, ఎంపీపీ పెందూర్ మోతిరాం, వైస్ ఎంపిపి అబ్దుల్ కలాంలతో పాటు ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొని భీం స్మారక జెండాను ఆవిష్కరించారు. అనంతరం సాంప్రదాయ బద్ధంగా సామూహిక పూజలు నిర్వహించి కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భీం ఆశయం చాలా గొప్పదని,జాతి, అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాట త్యాగం మరువలేనివని కొనియాడారు. భూమి,భుక్తి పరాయి పాలన నుండి విముక్తి కావాలని, జల్ జంగల్ జమిన్ నినాదంతో భీం చేసిన పోరాటం అందరికి ఆదర్శనీయమన్నారు. ఆయన పేరు, ప్రఖ్యాతి ప్రపంచ స్థాయిలో గుర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం పాటు పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంఘం అధ్యక్షుడు కుమ్రం నానేశ్వర్, సర్పంచ్‌లు రాథోడ్ బాయినబాయి, జగన్నాథ్‌రావు, నాయకులు భీంరావు, మడావి రఘునాథ్, చందన్‌షా,జంగు,భరత్ భూషన్, దంభిరావు, రాజేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.



## అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### - జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని దుర్గానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల లోయర్‌డ్యామ్, కోసి గ్రామంలోని డ్యామ్‌లో శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జడ్పి వైస్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసిఆర్‌దే అన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెంచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను పంపిణి చేస్తుందని అన్నారు. దుర్గానగర్‌లోని లోయర్ డ్యామ్‌లో 2.90 లక్షలు, కోసిని డ్యామ్‌లో 4.70లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, మండల వైస్ ప్రెసిడెండ్ స్వదేశ్ శర్మ, సహకార సంఘం చైర్మన్ ఉమామహేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ తిరుపతి గౌడ్, జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు,విష్ణు ,కోసిని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ధర్ని రమేష్, బికాస్, ప్రకాష్, మాజి జడ్పిటిసి మౌల్‌కర్ లక్ష్మణ్, ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కోసిని డ్యామ్‌లో చేప పిల్లలను వదులుతున్న జడ్పి వైస్ చైర్మన్

# నిర్మల్ వార్త



## పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి

భైంసారూరల్,ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంచేలా ప్రభుత్వం యోచిస్తున్నది. ఇందుకోసం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి (ఎస్ఎంసి)తో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమావేశాలు (పీటిఎం) సమావేశం నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రతీనెల మూడో శనివారం సమావేశం నిర్వహించి ప్రతి తరగతిలోని విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నిర్మల్ జిల్లా భైంసా మండల దేగాం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో తల్లి దండ్రుల ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల చదువుపై తల్లి దండ్రుల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో అన్ని రకాల వసతులను కల్పిస్తున్నట్లు వెల్లడించారు. విద్యాబోధన పటిష్టంగా అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

విద్యార్థి దశలో పదో తరగతి ప్రత్యేకమైన స్థానం ఉందని దానిలో మంచి ఫలితాలు సాధిస్తే భవిష్యత్తులో మరిన్ని విసయాలు సాధనకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతీ రోజు పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. ప్రదానోపాధ్యాయులు సుభద్ర మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ స్కాలర్‌షిప్, బీడి పెన్షన్ కొరకు అప్లై చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామ ఉప సర్పంచ్, ఎస్ఎంసి చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

## 47 మందిని వైద్య శిబిరానికి తరలింపు

జైనూర్,ప్రభాతవార్త

మండలంలోని మార్లవాయి గ్రామానికి చెందిన 47 మందికి ఎస్ఐ మధుకర్ వైద్య పరీక్షల నిమిత్తం వైద్య శిబిరానికి పంపారు. శనివారం మార్లవాయి గ్రామాన్ని సందర్శించి పోలీసులు మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. జిల్లాలోని కాగజ్‌నగర్‌లో నిర్వహిస్తున్న లైఫ్‌లైన్ మెగా వైద్య శిబిరానికి కంటి పరీక్షల నిమిత్తం గ్రామానికి చెందిన 47 మందిని పంపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనక ప్రతిభ, వెంకటేశ్వర్‌రావు , తదితరులు ఉన్నారు.



వైద్య శిబిరానికి గ్రామస్థులను పంపిస్తున్న ఎస్ఐ మధూకర్

టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అభ్యర్థులు

# సకాలంలో హాజరుకావాలి

**- జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి తెలిపారు. ఈ నెల 16న తేదీన జరుగనున్న పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 9 వేల 243 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నరని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ నెల 16వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి చర్యలతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ...జిల్లాలో 9 వేల 243 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరరు కానున్నారని, ఇందుకొరకు జిల్లాలో 27 పరీక్షా



కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 27 మంది ముఖ్య పర్యవేక్షక అధికారులు, 8 మంది లైజన్, 27 మంది సహాయ లైజన్ అధికారులు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 19 పి.హెచ్ స్కైబ్లను నియమించడం జరిగిందని, అన్ని చీఫ్ సూపరిండెంట్స్ గదులలో, పరీక్ష హాళ్ళలో సి.సి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులను గదికి 24, 36, 48 మంది చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓంఎంఆర్ కార్డ్స్ చాక్‌పీస్ పౌడర్, బ్లేడింగ్, వైట్‌నర్లను వినియోగించకూడదని వాడినట్లయితే సమాధాన పత్రాన్ని చెల్లనిదిగా పరిగణిస్తారని, పరీక్ష వేళలు ముగిసే వరకు అభ్యర్థులు హాల్లోనే ఉండాలని, పరీక్ష ప్రారంభమయ్యాక అభ్యర్థులకు అర్థమయ్యే రీతిలో గంటకొకసారి బిగ్గరగా ఘంగబెల్" మ్రోగించడం జరుగుతుందని, ఇన్విజిలేటర్ అభ్యర్థులకు ప్రకటిస్తుంటారని, పరీక్ష ముగిసిన తర్వాత అందరి వద్ద నుండి ఓఎంఆర్ కార్డ్స్ తీసుకున్న తరువాత, అందరి బయోమెట్రిక్ అటెండర్స్ పూర్తయిన తరువాత అభ్యర్థులను ఒకేసారి బయటకు పంపిస్తారని తెలిపారు. పరీక్ష ముగిసిన తర్వాత అందరి వద్ద నుండి ఓఎంఆర్ కార్డులు తీసుకున్న తరువాత, అందరి బయోమెట్రిక్ అటెండన్స్ పూర్తయిన తరువాత అభ్యర్థులను ఒకేసారి యటకు పంపిస్తారని తెలిపారు.

## మంచిర్యాల వార్త



## ఏహెచ్‌టియు (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

మంచిర్యాల, ప్రభాతవార్త :

విమెన్ సేఫ్టీ వింగ్ మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల టాస్క్ ఇన్‌స్పెక్టర్ సీఐ అశోక్, ఎస్ఐ లచ్చన్నల ఆధ్వర్యంలో ఎంఐఎంఎస్ డిగ్రీ కళాశాల మంచిర్యాలలో బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్, సోషల్‌మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహహింస, మాదక ద్రవ్యాల వినియోగం మరియు తదితర అంశాలపై సంబంధిత శాఖల సమన్వయంతో జిల్లాలోని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై పిల్లలపై అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని సీఐ అశోక్ అన్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహించే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నెం. 108,100,1093,181 లకు ఫోన్ చేసి పోలీస్, ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు.



## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం 91వ జయంతి వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డు షాంఫీర్‌నగర్‌లో ఆల్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ఆల్ ముస్లీం మైనారిటీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్‌కలాం 91వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు అన్వర్ ఖాన్ మాట్లాడుతూ.. ఇండియన్ మిసైల్‌మాన్‌గా పిలవబడే కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖ్వాజ మోయినుద్దీన్, రసూల్ షరీఫ్, ఎండి. జాఫర్, రషీద్‌ఖాన్, ఫెరోజ్‌ఖాన్, షాదఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మధుసూదన్ రావు**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త :

లక్షెట్టిపేట పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. బ్యాంక్ లావాదేవీల కోసం ఎలాంటి ఫోన్లు నమ్మకూడదని, ఓటిపి వచ్చిందని చెబితే స్పందించకూడదన్నారు. లోన్ యాప్‌లో లోన్ పొందిన వారు ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మైనర్ బాలికల అక్రమ రవాణా, పోక్సో చట్టాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది కాలేజీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పల్లవి మోడల్ స్కూల్ నందు కూరగాయల మార్కెట్ ఏర్పాటు

**- చిన్నారులకు కూరగాయలపై అవగాహన**

మంచిర్యాల, ప్రభాతవార్త :

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జన్మభూమి నగర్‌లో గల పల్లవి మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపల్ జెన్సన్ జోసెఫ్ ఎల్కేజీ యూకేజీ ఫస్ట్ సెకండ్ క్లాస్ చిన్నారులతో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేశారు. కూరగాయలు తినడం వలన ఆరోగ్యంగా ఉంటారని, వీటిలో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని వారి సంతోషాన్ని మరియు మనోభావాలను వెల్లడిస్తూ ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పల్లవి మోడల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రమోహన్‌ని తల్లిదండ్రులు అభినందించారు.



## 20న వాక్‌ఇన్‌ఇంటర్వ్యూ

**- జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ వైద్య విధాన పరిషత్, జిల్లా అసుపత్రుల ప్రధాన కార్యాలయం పరిధిలోని బెల్లంపల్లి చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఒప్పంద సేవల పద్ధతిన పోస్టులను భర్తీ చేసేందుకు ఈ నెల 20వ తేదీన ఉదయం 10:30 గం॥ల నుండి 1:00 మధ్యాహ్నం 1:00 గం॥ల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ స్పెషలిస్ట్ (పిడియాట్రిషియన్-1, గైనకాలజిస్ట్-1, పల్మొనాలజిస్ట్-1), సివిల్ అసిస్టెంట్ సర్జన్ (జిడిఎంఒ) పోస్టులు, చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ అధికారి పోస్టులను ఒప్పంద పద్ధతిన భర్తీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డీఈఓ

మంచిర్యాల, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు మధ్యాహ్న భోజన అమలు విధానాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం రోజు అందించిన వెజిటేబుల్ పలావుని, ఆలు గడ్డ టమాట కూరను డిఈఓ స్వయంగా పరిశీలించి మధ్యాహ్న భోజనం తయారీ ఏజెన్సీ నిర్వాహకులు పుష్పలతతో మాట్లాడి తయారు విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు విద్యార్థులను మరియు బాలసభలో పాల్గొన్న తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో మెనూ ప్రకారం జరుగుతున్న మధ్యాహ్న భోజనం విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి చౌదరి ఇంచార్జి హెచ్ఎం వేణుగోపాల్, గుండేటి యోగేశ్వర్, రాజయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, మనోహర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతకు సింగరేణి మొదటి ప్రాధాన్యం

మందమర్రి టౌన్, ప్రభాతవార్త :



మందమర్రి ఏరియా రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ రవిప్రసాద్ జీఎం (ఎస్టేట్స్) ఆధ్వర్యంలో శనివారం రోజున మందమర్రి ఏరియా కెకె ఓసీపీ ని సందర్శించిన రక్షణ తనిఖీ బృందం ఈ సందర్భంగా కెకె ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ మరియు అధికారులు ఉద్యోగులు బృందానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వీయ రక్షణ పాటిస్తూ బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని కోరారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ కళాకారులు చేసిన యమ భూలోక యాత్ర అనే లఘు నాటిక పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రక్షణ తనిఖీ బృందం సభ్యులు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.





# కోలాం తెగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటాం

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదివాసి భవనంలో శనివారం ఏర్పాటు చేసిన కుమ్రం సూరు 25వ వర్ధంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి తెగల్లో కోలాం తెగ వెనకబడిందని వీరి అభివృద్ధికి కృషిచేస్తున్నామని, విద్యాభివృద్ధి జరిగితే తెగ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఆదివాసిలకు అభివృద్ధి కోసం ఎంతో మంది నాయకులు తమ ప్రాణాలను త్యాగం చేశారని అందులో కుమ్రం సూరు కూడా ఒకరని అన్నారు. వారందరి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆదివాసిలు అభివృద్ధి చెందాలని వారు అభివృద్ధి చెందిన రోజు త్యాగాలకు, పోరాటాలకు ఫలితం ఉంటుందన్నారు. ఆదివాసి గిరిజన పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని, మూఢ నమ్మకాలు వీడి అభివృద్ధి దిశగా సాగాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గుస్సాడి నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ వరణ్‌రెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు , జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి మణెమ్మ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనకయాదవరావు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, కోలాం తెగ నాయకులు ఆత్రం లక్ష్మణ్, గంగారాం, భీంరావు, వివిధ సంఘాల నాయకులు, ఆదివాసిలు పాల్గొన్నారు.

## గ్రూప్-I పరీక్షకు ప్రత్యేక బస్సులు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

గ్రూప్-1 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షల కోసం ఆసిఫాబాద్ నుండి ఆదిలాబాద్‌కు ఉదయం 4.30, ఆసిఫాబాద్ నుండి మంచిర్యాలకు 5.15 గంటల నుండి మొదలు కొని ప్రతీ 20 నిమిషాలకు ఒక బస్సును నడుపుతున్నట్లు అదే విధంగా బెజ్జూర్ నుండి కాగజ్‌నగర్‌కు ఉదయం 5.30, 6 గంటలకు, కౌటాల నుండి కాగజ్‌నగర్‌కు 6.30, గూడెం నుండి కాగజ్‌నగర్‌కు ఉదయం 5 గంటలకు సర్వీసులు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ అవకాశాన్ని పరీక్ష రాసే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం డిపో అసిస్టెంట్ మేనేజర్‌ను 7382800975 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్నా భోజన వసతి కల్పించాలి

కౌటాల,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మధ్యాహ్నా భోజన వసతి కల్పించాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు శనివారం కౌటాలలోని ఆయన నివాసంలో విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. గత ఐదు సంవత్సరాలు పాటు కోనేరుచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్నా భోజనం పెట్టడం వల్ల మంచి ఫలితాలు ఇచ్చాయని విద్యార్థుల హాజరుశాతం పెరిగిందని వారు గుర్తుచేశారు. ఈ కళాశాలకు చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాల నుండి విద్యార్థులు వస్తున్నట్లు దూరప్రాంతాల నుండి రావడంతో మధ్యాహ్నా భోజనంకు ఇబ్బంది అవుతున్న దృష్ట్యా విద్యార్థులు ఎమ్మెల్యేను భోజన వసతి కల్పించాలని కోరారు. దీంతో పాటు కళాశాలలో అదనపు గదులు పెంచాలని, మరుగుదొడ్లు నిర్మించాలని, ప్రహరిగోడ పనులు చేపట్టాలని విద్యార్థులు కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా విద్యార్థులకు మధ్యాహ్నా భోజన వసతి కల్పిస్తానని, దాంతో పాటు కళాశాలలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగినప్పుడే నాకు తృప్తింగా సంతృప్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఎంపిపి విశ్వనాథ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య, అధ్యాపకులు, టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.





## సైబర్ నేరాలపై అవగాహన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాగజ్‌నగర్ టౌన్ సీఐ రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు పూర్తి అవగాహన అవసరమని అప్పుడే ఎటువంటి నేరాలనైనా అరికట్టవచ్చుని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో నగదు లావాదేవీలు జరిపేవారు నెలకు ఒకరసారి తమ పాస్‌వర్డ్ మార్చుకోవడం సురక్షితం అని పేర్కొన్నారు. నేరం జరిగిన వెంటనే బాధితులు ఫిర్యాదు చేయకపోవడం వల్లే సైబర్ నేరగాళ్లు చెలరేగి పోతున్నారని అన్నారు. సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈవ్‌టీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డయల్ 100, సోషల్ ఎవిక్స్, ట్రాఫిక్ రూల్‌న, 181 టోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన కల్పించారు. సీటీం మహిళలకు సమస్యల పరిష్కవేదికగా షీటీం నిరంతరం కృషిచేస్తుందన్నారు. ఎవరైనా ఫోన్‌కాల్ బెదిరింపులకు గురిచేస్తే వారిపై పోలీసులకు, తల్లిదండ్రులకు నిర్భయంగా తెలపాలన్నారు. షీటీం దృష్టికి తీసుకువస్తే అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. విద్యార్థులు ఫేస్‌బుక్, వాట్సాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. పాఠశాల, కళాశాలల్లో యువత ర్యాగింగ్‌లకు పాల్పడవద్దని అన్నారు. పోలీసులు నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణల కోసం కృషిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాగర్, షీటీం ఏఎస్ఐ శ్రీనివాస్, షీటీం మహిళా కానిస్టేబుళ్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





విరాళం అందిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

## పాఠశాలకు అమెరికా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విరాళం

కెరమెరి,ప్రభాతవార్త

మండలంలోని సావర్‌ఖేడ ప్రభుత్వ పాఠశాలకు అమెరికాలోని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అరవింద్ రూ. 85 వేల ఖరీదు గల పుస్తకాలు, స్టడి మెటిరియల్ విరాళంగా అందజేశారు. ఆ పుస్తకాలను పాఠశాల ప్రదానోపాధ్యాయుడు కాడెర్ల రంగయ్యకు శనివారం విద్యార్థులకు పంపిణి చేశారు. కృష్ణా జిల్లా నందిగామకు చెందిన అరవింద్ 12 సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలపై సోషల్ మీడియాలోవచ్చిన వార్తలను చూసి ఈ మెటిరిల్ అందిస్తున్నట్లు చెప్పారు. తనతో పాటు రంగయ్య ఉపాద్యాయుని భార్య వీణ ఎలాంటి వేతనం లేకుండా ఉపాధ్యాయ సిబ్బంది ఉత్తమ భోదన అందిస్తున్నాన్నన్నారు. 2030 నాటికి సూపర్ 100 విద్యార్థులు, ఉత్తమ పౌరులు, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్‌లు, ఇంజనీర్‌గా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తాను బాధ్యతారహితంగా చేస్తున్నవిధులకు ఎంతో మంది దాతలు మద్దతు పలకడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటి చైర్మన్ నారాయణ, సిబ్బంది రమేష్, యోగిత, సంజీవ్,గ్రామ పెద్దలు నాగు, హరిదాస్, మనోహర్, సీతారాం, పోశెట్టి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్‌కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

భారతరత్న ఏపీజే అబ్దుల్‌కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలని అబ్దుల్‌కలాం పాఠశాల కరెస్పాండెంట్ ఫయాజ్, టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్‌లు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేపర్‌బాయ్ నుండి రాష్ట్రపతిగా ఎదిగిన ఘనత కలాంకు ఉందని ఆయన కన్న కలలు నిజం చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టకుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హసన్, టీయూడబ్ల్యూజే నాయకులు హన్నన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# రెండు నెలల్లో మూలవాగు బండ్ సుందరీకరణ పనులు పూర్తి చేయాలి

- శివరాత్రిలోగా వేములవాడ పట్టణం అధ్యాత్మికత ఉట్టి పడేలా తీర్చిదిద్దాలి
- వేములవాడలో వ్యర్థాలు ఇష్టారీతిన పడేసే వారికి జరిమానాలు వేయాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** వచ్చే రెండు నెలల్లోగా తిప్పాపూర్ చెక్ డ్యాం నుంచి బ్రిడ్జి వరకు 540 మీటర్ల మేర చేపడుతున్న మూల వాగు బండ్ సుందరీకరణ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శనివార కలెక్టరేట్‌లో వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్, మిషన్ భగీరథ, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ ఇంజనీర్లు, ప్రజారోగ్య విభాగం ఇంజనీర్లు, విటిడిఏ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 64 లక్షలతో చేపడుతున్న మూలవాగు సుందరీకరణ పనులను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే మూల వాగు బండ్ సుందరీకరణ పనుల టెండర్, అగ్రిమెంట్ ప్రక్రియ కూడ పూర్తయినందున వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, రివిట్ మెంట్, లైటింగ్ ఏర్పాట్లు ప్లాంటేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. వచ్చే శివరాత్రిలోగా వేములవాడ పట్టణంలో ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులను అధ్యాత్మికత, సుందరీకరణ ఉట్టిపడేలా తీర్చిదిద్దాలన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేసి వేములవాడ ముఖచిత్రం మారేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మూలవాగుపై నిర్మాణంలో ఉన్న వంతెనను వచ్చే శివరాత్రిలోగా నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టలని ఆర్అండ్‌బి ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలోని మినీ స్టేడియంకు సంబందించిన ఏజన్సీనీ ఫైనలైజ్ చేసుకుని ఈ నెలాఖరులోగా పనులు ప్రారంబించి వర్షకాలంలోగా పూర్తి చేయాలని ఆర్అండిబి అధికారులకు సూచించారు. అలాగే ప్రస్తుతం ఉన్న డాక్టర్ సినారె కళామందిరం ఆధునీకరణ పనులకు సంబందించి ఈ నెలాఖరులోగా టెండరింగ్ ప్రాసెస్ పూర్తి చేయలన్నారు. అక్టోబర్ మూడో వారంలోగా మిషన్ భగీరథ ద్వారా వేములవాడ పట్టణంలోని అన్ని వార్డులలోని ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరత ప్యాచ్ వర్క్ పనులు మొత్తం 40 కిలోమీటర్లకు గాను 37.5 కిలోమీటర్లు ఇప్పటికే పూరినత చేశామని సంబందిత ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. మిగతా 2.5 కిలోమీటర్ల ప్యాచ్ వర్క్ పనులను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. వేములవాడ పట్టణంలో గృహ వ్యర్థాలు రోడ్ల వెంట కనిపిస్తున్నాయని, వ్యర్థాలను ఇష్టారీతిన పడేసే వారికి జరిమానాలు విదించకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. పట్టణంలో రోడ్లపై వ్యర్థాలను పడేసే వారికి జరిమానాలు విదించడంకపోవడం వారికి కౌన్సిలింగ్ చేయకపోవడం వల్లే ఇలా జరుగుతుందన్నారు. నెలాఖరులోగా అవసరమైన చోట డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయలన్నారు. అన్ని చెత్త సేకరణ ఆటోలు అన్ని వార్డులలో తిప్పాలని పెర్కోన్నారు. వేములవాడ పట్టణంలోని మొత్తం 28 వార్డులకు గాను 13 వేల గృహలు ఉన్నాయని వీటిలో ఒక వెయ్యి ఇండ్లను సెలెక్ట్ చేసి వ్యర్థాల సేకరణ ప్రబావవంతంగా చేపట్టేందుకు ప్రయోగాత్మకంగా క్యూఆర్ కోడ్ విదానంలో ఇంటింటా వ్యర్థాల సేకరణ ప్రతి రోజు చేపట్టాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వేములవాడ పట్టణంలో చేపడుతున్న మూలవాగు ప్రాజెక్ట్ పనులకు సంబందించి ఇరిగేషన్ అధికారులు ఈ నెలాఖరులోగా టెండర్లను పూర్తి చేసి వచ్చే రెండు నెలల్లోగా పనులను పూర్తి చేయలన్నారు. బద్ది పోచమ్మ టెంపుల్‌కు సంబందించిన భూసేరకణ ప్రక్రియ పూర్తి చేసి అవార్డ్ కూడ పాస్ చేసినందున సంబందిత ఇండ్లను వెంటనే ఖాళీ చేయించేలా చూడాలని తెలిపారు. వేములవాడ పట్టణం నలువైపులా విటిడిఏ అధికారులు జంక్షన్‌లను నవంబర్ నెలాఖరులోగా సుందరంగా తీర్చిదిద్దాదలన్నారు. డంపింగ్ యార్డును అన్ని విదాలుగా పూర్తి చేసి అక్టోబర్ నెలాఖరులోగా వినియోగంలోకి తేవలన్నారు. డంపింగ్ యార్డ్‌కు వాహనాలు వెళ్లేందుకు వీలుగా సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేయలన్నారు. శ్యామకుంట వెజ్ మార్కెట్‌ను నవంబర్ 15లోగా పూర్తి చేయాలని, సమీకృత మార్కెట్‌ను సాద్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేమువాడకు వచ్చే అప్రోచ్ రోడ్లతో పాటు ప్రధాన రోడ్లు హరిత శోభను సంతరించుకోవాలని కమిషనర్‌కు సూచించారు. పట్టణంలోని ఏడు ప్రదాన స్ట్రెచ్‌లలో రోడ్లకు ఇరువైపులా గుబురుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని వేగవంతం చేసేందుకు వీలుగా సంబందిత అధికారులతో వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేయలన్నారు. పట్టణంలో బస్తీ దవాఖాన కోసం ఎంపిక చేసిన భవనంకు అవసరమైన మరమ్మతులు సాద్యమైనంత త్వరగా చేపట్టాలని కలెక్టర్ పెర్కోన్నారు. బస్తీ దవాఖానకు అవసరమైన స్టాఫ్‌ను రిక్రూట్ చేసుకోవాలని జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్‌మోహన్‌రావుకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, ఆర్‌డిఓ పవన్ కుమార్, ఆర్అండ్‌బి ఈఈ కిషన్‌రావు, పంచాయితీ రాజ్ ఈఈ సూర్యప్రకాష్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌రావు, తహసీల్దార్ రాజు, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారీ, విటిడిఏ ఎస్టేట్ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగా బయల్దేరండి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కరీంనగర్ నుండి జగిత్యాల,జగిత్యాల నుండి కరీంనగర్ వెళ్లే గ్రూప్-1 అభ్యర్థులు రైల్వే ట్రాక్ మరమ్మత్తుల దృష్టి తమ ప్రమాణ సమయాన్ని గంట ముందుగానే ప్రారంభించాలి. జగిత్యాల- కరీంనగర్ జాతీయ రహదారిపై గంగాధరలో గల రైల్వే గేటు వద్ద ట్రాక్ మరమ్మత్తులు జరుగుతున్న దృష్ట్యా కరీంనగర్ నుండి జగిత్యాలకు వచ్చే గ్రూప్-1 రాసే అభ్యర్థులు గంగాధర నుండి వయా బూరుగుపల్లి, తాటిపల్లి, మల్యాల, మల్యాలనరోడ్ వరకు సింగిల్ రోడ్డు ఉన్న దృష్ట్యా ప్రయాణ సమయం 1 గంట ఎక్కువ కావడం జరుగుతుంది.కావున పరీక్ష రాసే అభ్యర్థులు మీ ప్రయాణాన్ని గంట ముందు గాని ప్లాన్ చేసుకొని పరీక్షా కేంద్రాలకు ఉదయం 8:30 నిమిషాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ సింధూ శర్మ సూచించారు.

## సైబర్ మోసాలను అరికట్టడం కోసం

# అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

- రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పలు ఆన్‌లైన్ మోసాల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం వీటిపై ప్రజలను అప్రమత్తం చేస్తూ వారిని చైతన్యవంతులుగా చేయడం జరుగుతుందని అన్నారు. మోసం జరిగితే వెంటనే టోల్ ఫ్రీ 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. మొదటి చిన్న చిన్న మొత్తాల్లో పెట్టుబడి పెట్టించి తరువాత పెద్ద మొత్తంలో మోసం చేయడానికి సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తుంటారని, ఈ విధంగా వివిధ రకాల పద్ధతుల్లో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల భారీన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సిపి తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గత కొద్ది రోజుల వ్యవధిలో రిపోర్టు అయిన కొన్ని కేసుల వివరాలను వివరిస్తూ సైబర్ నేరాలకు చెక్ పెట్టాలంటే సైబర్ పోలీసు వారి సూచనలను పాటించాలని సూచించారు.

# హనుమాన్ దేవాలయంలో సీపీ సత్యనారాయణ ప్రత్యేక పూజలు



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలోని ప్రిసిద్ధిగాంచిన శ్రీహనుమాన్ దేవాలయంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ వి.సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సత్యనారాయణ మాట్లాడుతూ దైవ దర్శనాలతో మనసుకు ప్రశాంతత, పుణ్యం లభిస్తుందన్నారు. హనుమాన్ దేవుని చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ఇష్టపడతారన్నారు. శ్రీనివాస్‌నగర్ హనుమాన్ దేవాలయం దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ముందుగా దేవాలయానికి విచ్చేసిన సీపీ సత్యనారాయణకు సీఐ రాజ్‌కుమార్, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి పూలమాల, శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజ్‌కుమార్, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీ రామాంజనేయ, కొట్ట నరేష్, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో ముందుకు సాగుతూ లక్ష్యాలను సాధిస్తే ఉజ్వల భవిష్యత్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో ప్రతీ ఒక్కరూ రక్షణతో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ అన్నారు. 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకొని ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ, 11వ గనులపై శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం కల్వల నారాయణ హాజరై మాట్లాడుతూ రక్షణ వారోత్సవాలను ప్రతీ సంవత్సరం నిర్వహించుకోవడం మనం రక్షణపై మరిచిపోకుండా గుర్తుచేసేందుకు ఈ పక్షోత్సవాలు ఒక సమీక్షలాగా ఉంటాయని అన్నారు. చేసే చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని, రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని అన్నారు. తదనంతరం రక్షణ కమిటీ సభ్యులతో జిఎం కల్వల నారాయణ గనుల్లోకి దిగి రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా రక్షణపై కార్మికులకు ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిఎం క్వాలిటీ రామగుండం రీజియన్, కన్వీనర్ కె.వెంకటేశ్వర్ రావు, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎన్.వెంకటేశ్వర్ రావు, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, ప్రాజెక్ట్ అధికారి ఎస్.చంద్రశేఖర్, ఏజంట్ చిలక శ్రీనివాస్, మెనేజర్ గోవింద రావు, నెహ్రు, రాందాస్, ఫిట్ సెక్రటరీ దాసరి నర్సయ్య, మల్లయ్య, నాయిని శంకర్, సంక్షేమాధికారి గణేష్, రవీందర్, రక్షణ కమిటీ మెంబర్స్ వి.శ్రీనివాస్, మురళీక్రిష్ణ, శ్రీనివాసులు, ఓం ప్రకాష్, అమర్నాథ్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

# అకాల వర్షంతో అన్నదాత విలవిల

మొదటి పేజీ తరువాయి...

- అందరికీ అన్నం పెట్టే చేతులను జోడించి నమస్కరిస్తూ ఆదుకోవాలన్న రైతులు

ఏదైనా సలహా ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారిని కోరగా ఆ ప్రాంత సెక్షన్ అధికారి రేవతిని ఫీల్డ్ పైకి పంపి పూర్తి వివరాలు తెలుసుకొని మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని ఫోన్లో రైతుకు ధైర్యం చెప్పారు. మండలంలో పంట నేలకు ఒరిగిన రైతులు లీటరు నీటిలో పది గ్రాముల ఉప్పును కలిపి పిచికారీ చేయాలని దానివల్ల ధాన్యం గింజలు నేలకొరిగిన మొలకెత్తకుండా ఉంటాయని ఇట్టి విషయాన్ని రైతులు గమనించాలని రైతులను కోరారు. కాగా రైతు భార్య నల్ల ఎల్లవ్వ వ్యవసాయ అధికారి రేవతికి రెండు చేతులు జోడించి నమస్కరిస్తూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట నోటికొచ్చిన సమయంలో అకాల వర్షాలతో చేయి జారిపోతుందని అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట పైసల కోసం ఎదురుచూస్తున్న సమయంలో పంట చేతికి రాకుండా నేలపాలు కావటంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని బ్యాంకు అధికారులు ఇప్పటికే అప్పు కట్టాలని ఇంటి చుట్టూ తిరుగుతున్నారని పంట చేతికి రాగానే వారికి కడతానని చెప్పానని ఇప్పుడు ఏం చేయాలో బ్యాంకు అధికారులకు ఏం చెప్పాలో పాలుపోవడం లేదని గుక్కపట్టి ఏడుస్తూ ఆవేదన వ్యక్తం చేస్తూ రెండు చేతులు జోడించి కోరడంతో పై అధికారులకు తెలియజేస్తానని తను రైతులను ఓదార్చింది. ఇట్టి విషయంపై మండల వ్యవసాయ అధికారి స్పందిస్తూ ఇప్పటికి మండలంలో మొత్తంలో సుమారు అరవై ఎకరాల వరి పంట నేలకొరిగినట్లు మా దృష్టికి వచ్చిందని ప్రభుత్వానికి నివేదిస్తామని రైతులు అధైర్యపడవద్దని తెలిపారు.

